## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:274 | మంగళవారం 06-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి



- ఇరు దేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్పూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు– డిప్యూటీ– సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా,

2లో..

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల



మిగతాది 2లో

## ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా నష్టం
## అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. సోమవారం ఆయన పెద్దాపురం మండలం జే తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

- హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు– కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలిసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు.

2లో

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

- కేంద్ర,రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి
- రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి
- కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్




ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు.

2లో

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది



"
- ఉద్యోగాల నియమకాలు..కొత్త బస్సుల కొనుగోళ్లు చేశాం
- అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం
- ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనకపడేయవద్దు
- ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన
"

హైదరాబాద్,మే5(ఆర్ఎన్ఎ): కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో పడుతున్న సమయంలో ఆర్టీసీ సమ్మె ప్రతిపాదన సరికాదని అన్నారు. సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ని ఆర్టీసీ సంఘాల నేతలు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన వారిలో ఆర్టీసీ జేఏసీ చైర్మన్ టీఎంయూ జనరల్ సెక్రెటరీ అశ్వద్ధామరెడ్డి, ఎన్ఎంయూ జనరల్ సెక్రెటరీ నరేందర్, కార్మిక సంఘ్ జనరల్ సెక్రెటరీ ఎర్ర స్వామి కుమార్ , ఎస్టీఎంయూ జనరల్ సెక్రెటరీ పున్న హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

2లో

## పెరుగుతున్న ఎండలతో జనం బెంబేలు



తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగుతోంది. అప్పుడప్పుడు వానలు పడినా ఎండలు మాత్రం తగ్గేదేలే అన్నట్లు దంచికొడుతున్నాయి. రానున్న రోజుల్లో మరింతగా విజృంభిచనున్నట్లు– వాతావరణ శాఖ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా.. మే 15 తర్వాత ఎండల తీవ్రత మరింత పెరగనుందని తెలిపింది. ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలకు తోడుగా 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని పేర్కొంది. 12 జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. ఇక, ఈశాన్య తెలంగాణలో మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో పలు జిల్లాలకు

## మే 7న ఆర్టీసీ సమ్మె..
## హైదరాబాద్‌లో భారీ కవాతు




2లో

## యూరియా అధికంగా వాడి..
### పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల




2లో

# సంపాదకీయం

## సుమతీ శతకంలో చేరని పద్యాలు

సుమతీశతకం యొక్క తాళపత్ర ప్రతులలో ఉన్న, ముద్రిత సంచికల్లో లేకపోయిన పద్యాలను భట్టు వెంకటరావు ఎంపిక చేసి భావవివరణతో అందించారు. ఈ పద్యాలు 1811లో కరుటూరి అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో లభించాయి, వాటిలో కొన్నింటి చివరి పాదాలు మాత్రమే నష్టపోయినవిగా ఉన్నాయి.

ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్థంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి (%షశీతీస ఱఅసవఞ).

ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990–91, 1930–31, 1870–71, 1810–11, 1750–51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి.

ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య.

కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సామున చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేదో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబుచ్చడం ఎలాంటిదంటే%-ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం.

కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పునను చీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం.

కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం.

కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.

కం. యెడ్డెడు సతివలపెరుగని జడ్డలబడి తిరుగువాడు జాణుండగునా యడ్డముడిడ్డము దిరిగితె తెడ్డెరుగునె పాలతీపి తెలియర సుమతీ! (106) రాత సరిగా లేక చదవడానికి కష్టంగా ఉన్న పద్యాలు పది వరకూ ఈ తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అటువంటి పద్యాలలో ఇది ఒకటి. రాతలో మూడవ పాదంలో అక్షరాలు 'యడ్డముడిగటము దిరిగితె' అని ఉన్నాయి. పద్యం భావానికి సరిపోయేట్లుగా మూడో పాదం సవరించి రాయబడింది. సరసత తెలియని వ్యక్తులతో చేసే స్నేహం వలన ఇంట్లోని భార్య పిల్లలకు కష్టమే కలుగుతుంది తప్ప ప్రయోజనం ఉండదని చెప్పడం ఇందులో భావం.

కం. చెపలత లాభము చెరుచును నెపమున పగవారి గూడి నేరము లెంచున్ అపవాదించును నమ్మిక కపటాత్మునితోడి పొందు కాదుర సుమతీ! (91) సుమతీశతకంలోని పద్యాల ముద్ర పూర్తిగా ఉన్న పద్యాలలో ఇది ఒకటి. మూడవ పాదంలో 'ఆపలాచించును నమ్మిక' అని రాతలో అక్షరాలను బట్టి 'నమ్మకం అతిగా వాదించేలా చేస్తుంది' అన్న భావం గ్రహించి, దానికి దగ్గరగా సరిచేయబడింది.

కం. పగవాడు తనకు జిక్కిన పగచంపుట మేలు చేసి పంపుట ధరలో పగవానికదియె చంపుట తగువానికి అదియె నీతి తథ్యము సుమతీ! (52) శత్రువు నిస్సహాయుడై చిక్కిన తరువాత కూడా అతడిని పగవానిగా చూడడం మానవత్వంతో కూడుకున్న పని కాదని, కరుణించి వదిలి వేయడమే సరైనది అని ఇందులో భావం.

కం. కుటిలాత్ముని నొనగూడకు పటువై సభలోన వెడల బల్కకు మతి దు ర్ఘటమగు కార్యము శాయకు నిటలాక్షుని మీద భక్తి నిల్పుము సుమతీ! (57) కుటిలస్వభావుడైన వ్యక్తితో స్నేహం చేయడం, సభలో అందరి ఎదుట అవసరాన్ని మించిన గొప్పదనపు మాటలను మాట్లాడడం, నలుగురికి హాని చేసే పనులను చేయడం వంటివి తగని పనులని, నిటలాక్షుడైన శివుడిని నిరతం ధ్యానించడం శ్రేయస్సును కలుగజేస్తుందని చెబుతుంది పై పద్యం.

కం. కనరానిది పరతత్వము వినరానిది గురువు నింద, వినికనియైనన్ అనరానిది పరుషత్వము మనరాదవివేకి తోడ మతముర సుమతీ! (73) మనిషి చూపు దైవత్వానికి సంబంధించిన సంగతులను చూడలేదు. అలాగే సత్పురుషుడు గురువును చేసే నిందను వినలేడు. ఒకరిని గురించి చెడుగా విన్నప్పటికీ, చూసినప్పటికీ కూడా పరుషంగా మాట్లాడకూడదు. అలాగే, అవివేకితో స్నేహం ఎక్కువ కాలం కొనసాగించకూడదు అని భావం.

కం. తెరవున యేనుగు పోదగని మొరయించుకు వెర్రిగండు మొరగిన భంగిన్ దొర నల్పుడెరుగ కాడిన సరిసేయగ వలదు వాని సహజము సుమతీ! (74) ఏనుగు దారిలో నడుస్తున్నప్పుడు అల్ప జంతువులు భయంతోనూ, ఆశ్చర్యంతోనూ అనవసరమైన ఆర్భాటం చేసి అభాసుపాలైనట్లుగా, అల్పుడైన వ్యక్తి విజ్ఞత కోల్పోయి మాటాడే మాటలను గురించి ఉత్తముడైన వ్యక్తి పట్టించుకోనవసరం లేదని, ఒకవేళ సరిచేసే ప్రయత్నం చేస్తే, ఆ ప్రయత్నం వలన కూడా ప్రయోజనం ఉండదని భావం.

## సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?: రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారు? అని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు.

"ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా? మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా.

ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం." అని రేవంత్‌రెడ్డి అన్నారు.

సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

## తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్ట్ చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు-... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్ల నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటు-oదని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల

మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యూరియా అధికంగా వాడి..

### పోషించే భూతల్లిని నాశనం చేయొద్దు: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: వ్యవసాయంలో మరిన్ని మార్పులు రావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వికారాబాద్ జిల్లా ధరూర్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వరి సాగులోనూ పాక్షికంగా ఆరుతడి విధానం పాటించాలన్నారు. పురుగు మందులు, యూరియా వాడకం బాగా తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడి.. మనల్ని పోషించే భూతల్లిని నాశనం చేయొద్దని పేర్కొన్నారు.

"ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దీని సాగు పెరగాలి. ఇప్పుడు అన్ని జిల్లాల్లో ఈ పంట సాగుకు అనుమతి ఉంది. ఆయిల్‌పామ్‌లో మూడేళ్ల పాటు అంతర పంటలు కూడా వేసుకోవచ్చు. గతంలో ఈ పంట దిగుబడి ఆలస్యంగా వచ్చేది.. ఇప్పుడు మూడేళ్లకే వస్తోంది. దీని సాగుతో నెలకు రెండుసార్లు జీతం వచ్చినట్లు రైతులకు ఆదాయం వస్తుంది. గత ప్రభుత్వం పంటల బీమాను పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం పంటల బీమాను మళ్లీ పునరుద్ధరించనుంది. ఖజానా ఖాళీగా ఉండటం వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నాయి" అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది

మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఆర్టీసీ సంఘాల నేతలు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలపై ఉద్యోగులు ఎప్పుడైనా తనను కలవవచ్చని.. వారికి తానెప్పుడు అందుబాటులోనే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కరించడానికి తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల కోసం తమ కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం , ప్రయాణికుల సౌకర్యం ఈ మూడింటికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని..సమస్యలు పరిష్కారమవుతున్నాయని చెప్పారు. సమ్మె చేయొద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వంలో ఆర్టీసీ అభివృద్ధి కోసం 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామని.. ఒక్కరికైనా ఇబ్బంది పెట్టలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 ప్రకారం పే స్కేల్ 21 శాతం ఇచ్చామని..సంవత్సరానికి రూ.412 కోట్ల భారం తమ ప్రభుత్వంపై పడుతోందని చెప్పారు. పీఎఫ్ ఆర్గనైజేషన్ సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.1039 కోట్లు చెల్లించామని వెల్లడించారు. నెలవారీ పీఎఫ్ కంట్రిబ్యూషన్ జనవరి-2024 నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీఎస్ బకాయిలు ఉద్యోగులకు రూ. 345 కోట్లు- చెల్లించామని అన్నారు. 1500 మందిని కారుణ్య నియామకాల కింద విధుల్లోకి తీసుకున్నామని వివరించారు. తమ ప్రభుత్వం టీజీఎస్ ఆర్టీసీలో 3038 మంది ఉద్యోగులను నియమించనుందని చెప్పారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపునివ్వడంతో స్పందించిన మంత్రి పొన్నం.. సమ్మె చేయొద్దని, చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆర్టీసీ సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు.

కాగా, తెలంగాణ వ్యాప్తంగా మే 7 నుండి ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఆర్టీసీ పరిరక్షణ, విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ.. మే 6 అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు కార్మికులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ప్రయత్నిస్తోంది.

## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్ అనగానే వెనుకబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు- కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డి కోరారు.

నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరు రోడ్డు కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాటలాడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ-ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్లు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 -టెక్స్-టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

## మే 7న ఆర్టీసీ సమ్మె.. హైదరాబాద్‌లో భారీ కవాతు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఈ నెల 7న సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ ఆర్టీసీ జేఏసీ.. సమ్మె సన్నద్ధతలో భాగంగా భారీ ఎత్తున కార్మికులతో కవాతు నిర్వహిస్తోంది. ఆర్టీసీ కళాభవన్ నుంచి ప్రారంభమైన కవాతు.. బస్ భవన్ వరకు కొనసాగనుంది. తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసులు కూడా ఇచ్చామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న తెలిపారు. అయినప్పటికి యాజమాన్యం చర్చలకు ఆహ్వానించకపోవడంతో సమ్మె సన్నద్ధతలో భాగంగా కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల కవాతు దృష్ట్యా పోలీసులను భారీగా మోహరించారు.

## కవల శిశువుల మృతి.. ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన



ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆస్పత్రిలో గర్భవతికి సిజేరియన్ చేయగా.. కవల శిశువులు మృతి చెందారు. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లే కవలలు మృతి చెందారని బంధువులు ఆరోపిస్తున్నారు. వీడియో కాల్ ద్వారా నర్సులతో ఆపరేషన్ చేయించారని వాపోతున్నారు. తమకు న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.

# మహిళల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను విరమించుకోవాలి

● పి ఓ డబ్ల్యూ,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ,ఐద్వా

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.05)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-మే 7 నుంచి 30 వరకు తెలంగాణలో హైదరాబాదులో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలను విరమించుకోవాలని పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీతా,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ,ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శోభన,సబిత లు సమావేశమై వారు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో రోజు మహిళలపై, అత్యాచారాలు, జరుగుతుంటే అరికట్టలేని పాలకులు బాధలతో,ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న మహిళల్ని రక్షించడంలో



చిత్తశుద్ధి లేదని కానీ అందాల పోటీలు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న ప్రజల మీద భారం వేసే పని అన్నారు.ఈ పోటీలకు సుమారు 250 కోట్లు ఖర్చు అవుతుందని,వీటిని మహిళా సంక్షేమానికి ఖర్చు చేస్తే మహిళల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.శ్రమైక జీవన సౌందర్యానికి ప్రాధాన్యత నిచ్చే మహిళలను తల్లిగా,గౌరవించే ఈ దేశంలో అర్ధ నగ్నంగా అంగాంగం కొలిచి సౌందర్య వతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను ఈ దేశం మహిళలు ఎంత మాత్రం సహించరని ఇది వారి ఆత్మ గౌరవానికి భంగకరమైనదని,కృత్రిమ సాధువుల ద్వారా సాదానాల ద్వారా రంగు,ఎత్తు పెంచుకోవచ్చు అన్న భ్రమలను మహిళల్లో,పిల్లలలో పెంపొందించడమే లక్ష్యంగా అడ్వర్టైజ్మెంట్లకు పనికొచ్చే ఫ్యాషన్ ప్రపంచ ప్రచార సాధనాలుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు.తెలంగాణ మహిళ ఆత్మ గౌరవ పోరాటానికి స్ఫూర్తి.అందాల పోటీలు ఉమెన్ ఎంపవర్మెంట్ కు సంకేతం కాదు.మహిళల వ్యక్తి వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శోభన సబిత తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ చట్టాల రక్షణకై జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



● దాసరిపాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.05)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-కార్మిక వర్గ చట్టల రక్షణకై 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.సోమవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి మండలంలో ఉన్న పరిశ్రమల యజమానులకు జిల్లా వైద్యాధికారి డీఎంహెచ్వోకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని ఇలాంటి చట్టాలు అమలు చేయకుండా కార్మిక వర్గంతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని,కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న స్కీం వర్కర్లు,ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నదని,పారితోషకం పేరుతో ఆశ వర్కర్ల శ్రమదోపిడి చేస్తున్నదని ఏళ్ల తరబడిగా గ్రామాలలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ,పర్మినెంట్ చేయాలని కార్మిక చట్టాల అమలు చేయాలని,పని భారం తగ్గించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ,మంగమ్మ,రవి,శీను,ఐలయ్య, సురేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై దాడులు చేస్తున్న ఉగ్రవాదులను వెంటనే అరెస్ట్ చేయాలి



**జనసముద్రం మే 5ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో భాగంగా భారతదేశ మూలో ఉన్న పాకిస్థాన్ వాళ్ళు మన దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని అదే విధంగా మండలములో అక్రమంగా ప్రవేశించిన రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తు బిజెపి ఎల్కతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు:కంచర్ల శంకరయ్య. ముష్కే వెంకటేష్.జనగాని కిష్టయ్య.ఆదేపు శ్రీవర్ధన్,చీదురాలవెంకటేష్ ,బీట్ల లింయ్య,సింగరబోయిన రాజు,కోడం రమేష్, అల్లికుమార్, వంగరవి, ఉడుతసూర్యనారాయణ, గన్నాబోయిన నాగరాజు, ముప్పు రమేష్,దాసరి తేజ,మంతుర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కురవిలో ఘనంగా డా:రాంచందర్ నాయక్ దంపతుల జన్మదిన వివాహదినోత్సవ వేడుకలు.

**జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ , వారి సతీమణి డాక్టర్ ప్రమీల తమ జన్మదినోత్సవం మరియు వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవిలోని పవిత్రమైన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వైదిక నంతో హెూమాలు, అర్చనలు నిర్వహించి దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. దేవుని ఆశీస్సులతో ఈ పర్వదినాన్ని కుటుంబ సమేతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి హర్షాతిరేకంగా వేడుకలు జరిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై, దంపతులకు అభినందనలు తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అంతటా



ఆధ్యాత్మిక శోభతో, ఆనందోత్సాహాలతో సాగింది.ఈ సందర్భంగా డా. రాంచందర్ నాయక్ మాట్లాడుతూ, "భగవంతుని ఆశీస్సులు మా కుటుంబం మీద అలాగే ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజల ఆశీర్వాదాలతో ప్రజాసేవలో మరింత నిష్ఠతో ముందుకు సాగేందుకు ఇది ఒక ప్రేరణగా నిలుస్తుంది" అని తెలిపారు.

# అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

**జన సముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి దానిలో భాగంగా వివరాలు తెలియజేస్తూ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ అఖిల తన సిబ్బందితో భద్రాచలం రోడ్డులో గల హెచ్.పీ పెట్రోలు బంక్ సమీపంలో వాహనాల తనిఖీలు లో భాగంగా వాహనాలు చెకింగ్ చేస్తుండగా నిందితుడు ముత్యాల గణేష్ సన్నాఫ్ రాంబాబు, పుట్లగట్ల గూడెం గ్రామం. జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా, వాసి అశ్వారావుపేటలో దొంగలించిన మోటార్ సైకిల్ తో పరార్ అవుతుండగా పోలీసుల తనిఖీలలో చిక్కినాడు. తమదైన శైలిలో విచారించగా మొత్తం 10 మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 6 మోటార్ సైకిల్ ను . అశ్వారావుపేట స్టేషన్ పరిధిలో 3 మోటార్ సైకిల్



దమ్మపేటస్టేషన్ పరిధిలో 1 మోటార్ సైకిల్ దొంగిలించినాడు ముద్దాయి మద్యానికి, జల్సా లకు, వ్యసనాలకు, అలవాటు పడి వచ్చే ఆదాయం సరిపోక పోవటంతో సుమారు గత 6 నెలల నుండి మోటార్ సైకిల్ ను దొంగతనం చేసినాడు అట్టి మోటార్ సైకిల్ లను అశ్వారావుపేట పోలీసులు సమక్షంలో స్వాధీనపరచుకొని ముద్దాయిని రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు ఎస్సైలు యయాతి రాజు, అఖిల, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర రావు. కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు ,

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



● బిఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు అత్తెల్లి నాగరాజు

**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 5 మెదక్ జిల్లా**

విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని చిన్న శంకరంపేట మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అత్తెల్లి నాగరాజు విమర్శించాడు ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు దాదాపుగా 800 కోట్ల మేర ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వ వైఖరి విద్యార్థుల పట్ల శాపంగా మారిందని అన్నారు

# బిఆర్ఎస్ మండల యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఆర్థిక సహాయం...



**వెల్దండ,మే, 06(జనసముద్రం న్యూస్)**

పోతేపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఎనుముల లింగమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన %దీ=ా% మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశరు,మల్లమ్మ మృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో యువ నాయకులు చిన్న జంగయ్య, మార్కండేయుడు, చిన్న సైదయ్య, శ్రీను, బాలు, శివ, శ్రీకాంత్, అంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు...

# కేరళ రాష్ట్రంలో జరుగుచున్న మహిళా కూలీల జాతీయ సదస్సును జయప్రదం చేయండి

● మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.05)**

**జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

కేరళ రాష్ట్రంలోని మల్లాపురం పట్టణంలో మే 9,10 తేదీలలో జరుగుతున్న మహిళ వ్యవసాయ కూలీల జాతీయ సదస్సులో మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపునిచ్చారు.సోమవారం రోజున భువనగిరి మండల పరిధిలోని



ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా కూలీల సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ మహిళలు అన్ని రంగాలలో వివక్షత గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా రోజురోజుకు మహిళల పైన దాడులు,దౌర్జన్యాలు హత్యలు,అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.మగవారితో సమానంగా పనిచేస్తున్న వేతనం కాడ మాత్రం వివక్షత చూపుతున్నారని మహిళలకు ఒకరకంగా,పురుషుల ఒకరకంగా వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహిళలు వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నప్పుడు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రమకు తగ్గ వేతనాలు లేకపోవడం,మందులు పిచికారి చేసిన చెలల్లో పనిచేయడం వల్ల అనేక రకాలైన వ్యాధులకు గురవుతున్నారని,సరైన వేతనాలు లేక సరైన ఆహారము తినక అనేక జబ్బుల పాలవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా పాలకులు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని,సమాన పనికి సమాన వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,ప్రత్యేకమైన వైద్యము మహిళలకు అందించాలని,రక్షణ చట్టం తేవాలని కోరుతూ కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మహిళా కూలీల జాతీయ సదస్సులో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పద్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,గ్రామంలోని వ్యవసాయ కూలీలు అంతరి సత్తమ్మ,మాధవి,సువర్ణ,స్వాతి,కవిత,బొమ్మకంటి బాలమణి,కొండ పోచమ్మ,అందె అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.05)**



జనసముద్రం న్యూస్ బీబీనగర్:- చౌటుప్పల్ ఏసీపీ మధుసూధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్,బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి,శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వేణు యాదవ్,కురుమ,యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు పరిశీలించిన మాజీ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.05)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ 6వ వార్డులో వేస్తున్న సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ 10 లక్షల నిధులతో 6వ వార్డులో జరుగతున్న సిసి రోడ్డు పనులు పరిశీలించమని గత పాలక వర్గం సహకారంతో సిసి రోడ్డు ఏర్పాటుకు ఆమోదం తెలిపారని,రానున్న రోజుల్లో ఘట్కేసర్ మున్సిపాలిటీలో ప్రతి వార్డు అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని తెలుపడంతో ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాశ్రీన్ సుల్తానా,నాయకులు సిరాజ్,నాగేష్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలకు చేరికలతో బలమిస్తున్న కార్మికులు

**జనసముద్రం మందమర్రి**
కాసిపేట రెండవ గనిలో కార్తీక్ ఆధ్వర్యంలో కార్మికులను కలుసుకున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న లేబర్ కోడ్ ల వలన కార్మికులకు హక్కులనేవి లేకుండా పోయే ప్రమాదం ఉన్నదని ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మెలో దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికులతో పాటు సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక దూకుడుగా వ్యవహరిస్తుందని కార్మికులకు కొత్త హక్కులు ఇవ్వకపోగా చట్టబద్ధంగా ఉన్నటువంటి హక్కులను తీసివేసేలా కొత్తకోడ్ లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని, అవి అమలు అయితే భవిష్యత్తులో పరిశ్రమలను నష్టాల్లో చూపెట్టి కార్మికుల పట్టు పైసలకు కూడా ఎసరు పెట్టే అవకాశం ఉన్నదని,సమ్మె చేస్తే కార్మికులకు చేయించిన కార్మిక



సంఘాలకూ పెనాల్టీ వేసే విధానంను తీసుకువస్తున్న తీరును కార్మికులు గమనించాలని అన్నారు.కార్మిక సంఘాల మధ్య ఎన్ని వైరుధ్యాలు ఉన్న కార్మికుల హక్కులను కాపాడడానికి ఒకే తాటిపైకి వచ్చి మే 20న జరుగు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని కార్మికులు అర్థం చేసుకొని రైతుల స్ఫూర్తితో లేబర్ కోడలు రద్దు అయ్యే వరకు కార్మిక సంఘాల పిలుపును అందుకొని ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. సింగరేణికి వచ్చిన లాభాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటాలు తీసుకుంటున్నాయే తప్ప కొత్త గనులను కేటాయించి భవిష్యత్తును పెంచుదామని చూడడం లేదని బకాయిలు సైతం పేరుకుపోతున్న పట్టించుకోవడంలేదని అన్నారు.కార్మికులను కార్మిక సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తూ ఐక్య పోరాటాలకు వారధిగా ఉన్న సిఐటియు సొంతింటి కల పెర్క్స్పై ఐటిమ్ ఆఫీస్ కి మారుపేరులతో పాటు ఇతర అంశాలపై కార్మికులకు కల్పిస్తున్న అవగాహన, పోరాటాన్ని గమనించిన పలువురు మైనింగ్ స్టాఫ్ ఓవర్ మెన్ మహేష్,రాజేష్,అరవింద్ టెక్నికల్ స్టాఫ్ ఫోర్ మెన్ నవీన్, ఎలక్ట్రిషన్ మధుకర్,సతీష్, సూరం మనోజ్, నాగుల మురళి,చిలక రాజేష్ అనే కార్మికులు యూనియన్ లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ స్వామి,అల్లి రాజేందర్,పిట్ సెక్రటరీ బుద్దే.సురేష్ ఆర్గనైజర్ విద్యాసాగర్ షిఫ్ట్ ఇంచార్జ్ నామాని.సురేష్, శ్రావణ్,సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ లు పాల్గొన్నారు.

## కొన్న వారి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకులితీసుకుపోవాలని రైతుల ఆవేదనలిజన్నారం తాసిల్దార్ కు వినతిపత్రంలిఅందచేత




**జన సమితి న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం**
మంచిర్యాల జిల్లా మండలంలోని సోమవారం రోజున జన్నారం తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి రైతులు వినతి పత్రం అందజేశారు వరి ధాన్యాన్ని కొని మిల్లులకు పంపకుండా నిర్లక్ష్యం వహించడంతో అకాల వర్షాల కారణంగా వడ్లు తడిసి మొలకల పరిస్థితికి చేరుకున్నాయని రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే వరి ధాన్యాన్ని మిల్లులకు పంపాలని రైతులు ఆవేదన చెందుతున్నారు అంతేకాకుండా తూకం రూపకంగా అదనంగా నాలుగు నుంచి ఐదు కిలోల వడ్లను అదనంగా తీసుకుంటున్నారని ఆవేదన చెందారు వరి ధాన్యం తడిసి నష్టపోతున్న రైతులు ఈ విధంగా అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద కాంటపెట్టి నిలువ ఉంచిన వడ్లను తడిసి ఖరబ్ అవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చెందుతున్నారని ఇప్పటికైనా అధికారులు వెంటనే లారీలను తెప్పించి రైస్ మిల్లులకు వడ్లు తరలించాలని రైతులు జన్నారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో శ్రీరాముల భూమాచారి మరియు జన్నారం మండల రైతులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లాలో పలువురు సిఐలు బదిలీ



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.05)**
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో పలువురు సిఐలు బదిలీ అయ్యారు.భువనగిరి టౌన్ సిఐ సురేష్ కుమార్ స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో యాదగిరిగుట్ట సిఐ రమేష్ కుమార్ వచ్చారు.యాదగిరిగుట్టకు రాచకొండ సిఐ సెల్ ఇన్స్పెక్టర్ బి భాస్కర్ వచ్చారు.యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం కొండల్ రావు ఆలేరుకు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో సి శంకర్ గౌడ్ వచ్చారు.చౌటుప్పల్ ట్రాఫిక్ టిఎస్ మురళీమోహన్ సిసిఆర్బి నుంచి వచ్చారు.భువనగిరి రూరల్ ఎస్హెచ్ఓ సంతోష్ కుమార్ కు హయత్ నగర్ పిఎస్ డిఐగా పోస్ట్ లభించింది.

# భరత్ నగర్ ఎస్పి నగర్ లో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాదయాత్ర

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 6**
కూకట్పల్లి నియోజకవర్గంలో ఫతే నగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ ఎస్పీ నగర్ కాలనీ లో సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు పాదయాత్రలో భాగంగా స్థానికులనుండి సమస్యలు మంచినీటి లో ప్రెషర్ సమస్య మరియు విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతునాయని ఇంటి కిరాయిదారులు వాహనాలు ఇంటి బయట పెట్టడం వల్ల కార్లు రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి సమస్యలను తీసుకురావడం జరిగింది కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యుత్ వైర్లకొరకు టీ ఎస్ పి డీ సీ ఎల్ అధికారులతో పర్యటించి అంచులను వేయించడం జరిగింది బడ్జెట్ అందుబాటును బట్టి పనులు ప్రారంభిస్తామని ఇంటి యజమానులతో కలిసి పార్కింగ్ సమస్యను



పరిష్కరించికోవాలని త్రాగునీరు లో ప్రెషర్ సమస్య పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్పీ నగర్ అధ్యక్షులు కార్తీక్, ప్రధాన కార్యదర్శి వినోద, మాజీ అధ్యక్షురాలు జ్యోతి గౌడ్,రాములు గుప్తా,సంతోష్,కృష్ణారెడ్డి, రాజేష్ శ్రీను ప్రభు,ప్రవీణ్,నవీన్,పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 5**
మహబూబాబాద్ జిల్లా లో ఘనంగా ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు.ఏరియా ఆస్పత్రిలో గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవాలు. వివిధ దేవాలయాల్లో రామచందర్ నాయక్ పేరిట ప్రత్యేక పూజలుప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు...!20 కిలోల భారీ కేక్ కట్ చేసిన రాంరెడ్డి, గునిగంటి కమలాకర్.వాడవాడల్లో కేక్ కటింగ్‌లు.. స్వీట్ల పంపిణీకార్యక్రమంలో పాల్గొన్నచిన్నగూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, సీనియర్ నాయకులు ప్రమోద్ రెడ్డి, యువజన జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు సందీప్, చిన్నగూడూరు మాజీ వైస్ ఎంపీపీ పెళ్లి బిక్కు నాయక్ పట్ల కిరణ్ ఎస్టి సెల్ అధ్యక్షులు వెంకన్న వీరన్న, మండల యూత్ అధ్యక్షులు దాసరి రాజు, నాయకులు బిక్కు, మండల ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు గాయాలైన ఎడమ మల్లేష్ ను పరామర్శించిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 5**
మహబూబబాద్ జిల్లా బయ్యారం మండలం వినోభనగర్ గ్రామానికి చెందిన ఎడమ మల్లేష్ గత మూడు రోజుల క్రితం మహబూబాబాద్ నుండి వినోభానగరం ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదవశాత్తు కుక్క అడ్డొచ్చి తీవ్ర గాయాలయ్యాయి ఆ గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఈ రోజు ఎడమ మల్లేష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేష్ తో మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వివరాలు మరియు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. వెంటనే హాస్పటల్లో చికిత్సకు ఖర్చయిన బిల్లులను సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవాలని బాధితుడికి సూచించారు. ఈ పరామర్శలో వారితోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడబోయిన ప్రభాకర్, ఆవుల లింగయ్య, మేకల ఉప్పలయ్య, శ్రీపతి ఉపేందర్,కందుకూరి ప్రదీప్,కొమ్మనబోయిన సదానందం, కొత్తపల్లి బాలరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కూకట్పల్లిలో నిర్వహించిన బీజేపీ నిరసన పాదయాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు.

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 7**
కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలో అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా కూకట్ పల్లి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ నిరసన పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు, జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత్‌లో గడువు ముగిసినప్పటికీ ఇంకా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ,బాంగ్లాదేశీ మరియు రోహింగ్యా వలసదారులను వెంటనే దేశం విడిచిపోవాలని డిమాండ్ చేస్తూ, దేశ భద్రతతో కూడిన అంశాల్లో ఎలాంటి రాజీ లేదని, అక్రమ వలసదారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ. ఉగ్రవాదం,దేశం విడిచి వెళ్ళిపోయే వరకు అక్రమ వలసదారులకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందనీ వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. మేడ్చల్ జిల్లా (అర్బన్) బిజెపి అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ




ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్శనపల్లి సూర్యారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ మరియు డివిజన్ స్థాయి బీజేపీ, బీజేవైయం నాయకులు, కార్యకర్తలు, మోర్చాల విభాగాల ప్రతినిధులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, మద్దతుదారులు కూడ విశేషంగా స్పందించారు.

# పొనుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేసిన డాక్టర్ బి రవి రాథోడ్




- బి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ (మే 5)**
మహబూబాబాద్ జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని పొనుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంభంధించిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంభందించిన పరికరాలను అమర్చు కోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు . స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచి యుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా హాస్పిటల్ యాజమాన్యానికి ఆదేశించడం జరిగిందని అన్నారు. ఫామ్ -ఎఫ్ , ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం బిఎఫ్, లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం అందిస్తూ పేదల కడుపు నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు

- ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.05)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-రేషన్ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టి నెల రోజులు అవుతుందని,ఉగాది పండుగ రోజున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు.రేషన్ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా అన్ని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు.అందులో భాగంగా ప్రతి జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు 6 కిలోల చొప్పున 3,200 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రభుత్వం కేటాయించింది.పక్క దారి పడుతున్న దొడ్డు బియ్యం.రేషన్ షాపుల ద్వారా ఇస్తున్న దొడ్డు రకం బియ్యం చాలా వరకు పక్కదారి పడుతున్నాయి.ఆ బియ్యాన్ని కేవలం 40 శాతం మంది ప్రజలే తింటుండగా,మిగతా వినియోగదారులు రేషన్ డీలర్లకు 10 నుంచి 12 రూపాయలకు కిలో చొప్పున విక్రయిస్తున్నారు.మరికొందరు వ్యాపారులు,సంచార జాతులకు చెందిన వారికి కిలో 12 నుంచి 15 రూపాయలకు విక్రయిస్తున్నారు.ఈ బియ్యం అటు,ఇటు తిరిగి రీసైక్లింగ్ అయి రేషన్ షాపులకే చేరుకుంటున్నాయి.మరికొంత మంది పెద్ద ఎత్తున మహారాష్ట్ర,ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా



సంబంధిత శాఖాధికారులు ఎన్ని కేసులు పెట్టినా,ఎంత నిఘా పెట్టినా అక్రమ దందాకు అడ్డుకట్ట పడలేదు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కడుపు నింపేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి బలవర్ధకమైన ఫోర్టిఫైడ్ రైస్ ఇచ్చినా వాటిని తినేందుకు మెజారిటీ ప్రజలు ఇష్ట పడడం లేదు.సన్న బియ్యం ఇస్తేనే అందరు వినియోగదారులు సద్వినియోగం చేసుకుంటారని భావించిన కాంగ్రెస్ పార్టీ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామని ప్రకటించి ప్రజలకు సన్న బియ్యం అందిస్తుందని తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం చాలా అప్పులో ఉన్న కూడా రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ఘనంగా ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జన్మదిన వేడుకలు.



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు, అభిమానులు.
మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఏరియా ఆస్పత్రిలో గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదినోత్సవాలు..వివిధ ఆలయాలలో డాక్టర్ రాంచందర్ నాయక్ పేరిట ప్రత్యేక పూజలు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు.20 కిలోల భారీ కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, గునిగంటి కమలాకర్. వేడుకలలో పాల్గొన్న సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బండి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ తదితరులు. పాల్గొన్నారు

# మదనపల్లి బెసంట్ థియసాపికల్ కాలేజ్ (BT)లో తొలగించిన ఇంటర్మీడియట్ క్లాసులను తిరిగి ప్రారంభించాలని కోరిన బహుజన్ యువసేన

**జనసముద్రం న్యూస్, 06 మే2025:**
మదనపల్లి,స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బహుజన్ యువసేన బి వై ఎస్ ఆధ్వర్యంలో మదనపల్లి బీటీ కాలేజ్ నందు గతంలో తొలగించిన ఇంటర్మీడియట్ కోర్సులు ఎయిడెడ్ పీజీ కోర్సులను నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా మళ్లీ తొలగించిన కోర్సులను ప్రారంభించి BT కాలేజీని యూనివర్సిటీగా ప్రకటించాలని సబ్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది, అనంతరం బహుజన్ యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి నందు చాలా సంవత్సరాలుగా ఎంతో చరిత్ర గల బెసంట్ థియసాపికల్ కాలేజ్ (BT) కాలేజ్ లో ఈ జిల్లా లోనే మొట్టమొదటిసారిగా ఇంటర్మీడియట్ కోర్సులను అలాగే ఈ రాయలసీమలోనే మొట్టమొదటిసారిగా పీజీ కోర్సులను మొదలు పెట్టడం జరిగిందని, అలాంటి చరిత్ర కలిగిన కాలేజీలో అన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ కోర్సులను గతంలో ఉన్న ప్రైవేటు యాజమాన్యం ఇంటర్మీడియట్ కోర్సులను తొలగించడం జరిగిందని, వాటితో పాటు పీజీ ఎయిడెడ్ కోర్సులను కూడా తొలగించడం జరిగిందని, దీంతో ఎంతోమంది పేద విద్యార్థులు కార్పొరేట్ మరియు గవర్నమెంట్ కాలేజీల్లో ఫీజులు చెల్లించి చదువుకోలేక, BT కాలేజీ నందు చదువుకుందామంటే ఆ కాలేజీ నందు ఇంటర్మీడియట్ కోర్సులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని, అలాగే ఉన్న కోర్సులకు చేరిన విద్యార్థులకు సరైన సర్టిఫైడ్ స్టాఫ్ లేక సరైన



మెయింటెనెన్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం బాలికలకు గర్ల్స్ కాలేజ్ మరియు ఉమెన్స్ కాలేజీలు ఉన్నాయని, బాలురులకు ఒక గవర్నమెంట్ ఇంటర్ కాలేజ్ గాని, డిగ్రీ కాలేజ్ గాని లేదని పునీత్ అన్నారు, కావున వెంటనే గతంలో తొలగించిన కోర్సులను ప్రారంభించాలని, గత ప్రభుత్వం వారు 2022 లో బీటీ కాలేజ్ ను ప్రభుత్వ పరం చేస్తున్నట్టు ఒక జీవోను విడుదల చేశారని, జీవోను విడుదల చేసినప్పటికీ ఆ రోజు నుండి ఈరోజుటి వరకు గత ప్రభుత్వం గాని, ప్రస్తుత ప్రభుత్వం గాని కాలేజ్ ని హాండ్ ఓవర్ చేసుకోకుండా, ఇచ్చిన జీవో కేవలం గాలిలో దీపం లాగా ఉంచి ఆ జీవో పైన స్పష్టత ఇవ్వకుండా, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారే గాని కాలేజీలు మాత్రం ప్రభుత్వం వారు హ్యాండోవర్ చేసుకోవడం లేదని,అలాగే గతంలో ఇప్పటి ఎమ్మెల్యే షాజహాన్ భాష, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 6 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన BT కాలేజ్ మ్యూజియం నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి, కోట్ల రూపాయలతో నిర్మించిన భవనం నిరుపయోగంగా మారడమే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోయిందని కావున పై తెలిపిన సమస్యలపై అనేకసార్లు ఉన్నత అధికారులకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది, కానీ సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు, కావున దయవుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా బీటీ కాలేజ్ నందు గతంలో తొలగించిన కోర్సులను తిరిగి ప్రారంభించి, మరీ ముఖ్యంగా ఇంటర్మీడియట్ కోర్సులను వెంటనే ప్రారంభించి అడ్మిషన్స్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు,అలాగే 2022 న విడుదల చేసిన జీవో ప్రకారం బీటీ కాలేజీ ను ప్రభుత్వం వారు హ్యాండోవర్ చేసుకొని యూనివర్సిటీగా ప్రకటించాలని పునీత్ కోరారు, వీటితోపాటు కోట్ల రూపాయలతో నిర్మించిన మ్యూజియం భవనాన్ని నిరుపయోగంగా మరియు ఆసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా చర్యలు తీసుకొని, ఆ భవనం పనులను పూర్తి చేసి ఉపయోగపడేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఎంతో చరిత్ర గల బీటీ కాలేజ్ కు పై తెలిపిన సమస్యలన్నీ పరిష్కరించి పూర్వ వైభవం తీసుకువచ్చేలాగా చర్యలు తీసుకోవాలని పునీత్ అన్నారు, ఈ కార్యక్రమంలో బహుజన యువజన నాయకులు జిలాని భాష, హరికృష్ణ, శశి కుమార్, వినయ్, బ్రహ్మ, గౌతమ్, బాలకృష్ణ, సతీష్, శశి కుమార్, దినేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎటువంటి అవకతవకులు జరగటానికి ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తావులేదు : కారంపూడి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కేశానుపల్లి కృష్ణబాబు



**జనసముద్రంన్యూస్, మే 5 , కారంపూడి**
స్థానిక మీడియా మిత్రుల తోటి కేశానుపల్లి కృష్ణబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలో ఈ ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అక్రమాలు జరిగినట్లు గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు మాట్లాడారు, ఆయన మాటలను మేము పూర్తిగా ఖండిస్తున్నాం. గురజాల నియోజకవర్గ పరిధిలో జరిగితే అక్కడ అధికారులుతో మాట్లాడాలని మేము సూచిస్తున్నాం. స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి పరిపాలనలో మండలంలోని అధికారులు శ్రద్ధగా నిజాయితీగా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని కృష్ణ బాబు అన్నారు.

## ఎంపీ ని కలిసిన జనసేన నాయకులు మరియు పేరంటాలపల్లి గ్రామస్తులు



**జనసముద్రం న్యూస్ వేలేరుపాడు:మే 5**
ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ ను పోలవరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా సోమవారం నాడు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మరియు పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు ఎంపీ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలానికి చెందిన నిర్వాసితుల సమస్యలు మరియు వేసవి కాల దృష్ట్యా త్రాగినీటి సమస్యలను వేసవికాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు దొర మామిడి గ్రామంలో వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు సక్రమంగా లేవని వారికి జీలుగుమిల్లి మండలంలోని ఏదైనా గ్రామంలో పునరావాసాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. ఐ టి డి పి ఓ రాముల నాయక్ ను వివరణ కోరగా గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకొని కలెక్టర్ గారికి మరియు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి సుధాకర్, జనసేన సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వాల క్రాంతికుమార్, మంచర్ల సమ్మయ్య, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

**రూ 35000 కనీస వేతనం డిమాండ్ చేస్తూ ఎఐటియుసి జాతీయ పోరాటం ప్రారంభం**

**జనసముద్రంన్యూస్, మే 5, నర్సరావుపేట, పల్నాడు జిల్లా**
ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం పల్నాడు జిల్లా నర్సరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఉద్దేశించి ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ....2024 నవంబర్ 7, 8 తేదీల లో బెంగళూరులో కనీస వేతనాల సమస్యపై వర్క్ షాప్ జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఏఐటియుసి నిర్వహించింది. నిత్యం పెరుగుతున్న ధరలు, నలుగురు సభ్యులు గల కుటుంబ అవసరాలు, కార్మికులకు గౌరవప్రద మైన జీవితం, తదితర విష అంశాలన్నిటినీ పరిగణన లోకి తీసుకుని, కనీస వేతనం 35000 రూ.లు ఉండాలని బెంగళూరులో జరిగిన వర్క్ షాప్ నిర్ణయించింది. 2025 ఫిబ్రవరి 12వ తేదీ గోవాలో జరిగిన ఏఐటియుసి వర్కింగ్ కమిటీ కనీస వేతనా ల సమస్యపై తీవ్రంగా చర్చిం చింది. సుదీర్ఘ చర్చల అనం తరం, బెంగళూరు వర్క్ షాప్ సిఫారసుచేసిన విధంగా, నెల కు రూ 35000 కనీస వేతన డిమాండ్ కు ఆమోదముద్ర వేసింది.2025 మే 5వ తేదీన " కనీస వేతనాలపై జాతీయ కోర్కెల దినం నిర్వహించాలని ఏఐటీయూసీ గోవా వర్కింగ్ కమిటీ పిలుపునిచ్చింది. మే 5వ తేదీ కారల్ మార్క్స్ జయంతి కూడా కావడంతో, ఏఐటీయూసీ యొక్క ఈ పిలుపుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఏర్పడింది. మే 5వతేదీ జాతీయ కోర్కెల దినం ఉద్యమానికి కనీస వేత నాల పరిధిలోకి వచ్చే కార్మికులు ఉద్యోగులు అందరినీసమీ కరించా కాంట్రాక్టు,



ఔట్సో ర్సింగ్ తదితర పద్ధతులపై పని చేస్తున్న కార్మికులందరినీ సమీకరించాలి. కనీస వేతనం రూ 35000 డిమాండ్ చేస్తే, త్వరలో ప్రక టించనున్న 8వ పి ఆర్ సి ద్వారా ఎంతో కొంత మెరుగు దల సాధించగలం.గతంలో కూడా ఎప్పుడూ అదే జరిగింది. డిమాండ్స్ లో రూ 35000 కనీస వేతనంతో పాటు, రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును తక్షణమే నియమించాలని, సంవత్సరాల తర బడి బకాయిపడి ఉన్న వేతనాలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా, ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని, డిమాండ్స్ అమలు చేయాలని,కార్మిక శాఖ ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టవంతం గావించి, ప్రతి నెలా క్రమం తప్పకుండా, నిర్ణీత తేదీనే, వేతనాల బట్వాడాకు భరోసా కల్పించాలి.వేతనాలకు సంబంధించి, మే 5వ తేదీన కనీస వేతనాల కిందకు వచ్చే కార్మికులను వేలాది మందిని సమీకరిద్దాం. ఎంతో కొంత మెరుగుదలను సాధిద్దాం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్ ,సిహెచ్ సత్యనారాయణ రాజు, దాసరి వరహాలు, ప్రసన్న కుమార్, గిరి శివ, వెంకట్ రెడ్డి ,డేవిడ్, దీనమ్మ, అనిల్, రాజా, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడికి గురైన ఉపాధి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి ఉచిత వైద్యం అందించాలి

**జనసముద్రం న్యూస్ కుక్కునూరు:మే 5**
తేనెటీగల దాడికి గురైన ఉపాధి కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఉచిత వైద్యం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు దాచారం పంచాయతీ నెమలిపేట గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో 10 కుటుంబాలపై తేనెటీగలు దాడి చేయడం జరిగిందన్నారు. తేనెటీగ దాడిలో క్షతగాత్రులైన ఉపాధి కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల నాయకులు వై నాగేంద్రరావు బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ రెక్కాడితేనే డొక్కలు నిండే ఉపాధి కూలీలకు మరో కష్టం ఎదురైందన్నారు. కూలీలు ఉపాధి పని చేస్తుండగా తేనెటీగల దాడిలో సుమారు 10 కుటుంబాలు పైగా క్షతగాత్రులు అయ్యారని తెలిపారు. అత్యవసర వైద్య నిమిత్తం కుక్కునూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న ఇది సరిపోదని అన్నారు. తీవ్ర గాయాలు పాలైన బాధితులను కుటుంబాలను ప్రభుత్వం



ఆదుకోవాలని వారికి ఉచితంగా వైద్యం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. గాయాలైన కుటుంబాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గాయాలైన వారిలో కంటి పల్లి శిరీష, కుమారి,పట్ల దుర్గమ్మ, కారం రామారావు కారం భద్రమ్మ, సీత, కౌలూరి శిరీష తదితరులు ఉన్నారన్నారు. వీరికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు పెంపు

**జనసముద్రంన్యూస్, మే 5, అమరావతి**
ఏపీలో పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వివాహిత మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులను 120 రోజుల నుండి 180 రోజులకు (ఆరు నెలలకు) పెంచుతూ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. తాజాగా దీనిపై 5.5.2025 అనగా సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా ఇద్దరు పిల్లలకు మాత్రమే వర్తింపజేసే ఈ సెలవుల నిబంధనను తొలగించింది.

## మాచర్ల శాఖ గ్రంథాలయంలో డ్రాయింగ్స్ అండ్ గేమ్స్ నిర్వహణ



**జనసముద్రం న్యూస్, మే 5, మాచర్ల**
ది:05-05-2025 అనగా సోమవారం మాచర్ల శాఖ గ్రంథాలయం లో 6వ రోజు డ్రాయింగ్ అండ్ గేమ్స్ నిర్వహించటం జరిగింది. ఇందులో హైస్కూల్ విద్యార్థులు మరియు జడ్పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలందరూ కలిసి మంచి పెయింటింగ్ అండ్ డ్రాయింగ్ వేశారు. మ్యూజికల్ చైర్స్ అండ్ కలర్ కలర్ గేమ్స్ ఆడారు. గ్రంథాలయ అధికారి కె.ఫణిభూషణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు 11మంది ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి



- జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న
- జిల్లా ఎస్పీ నిర్వహించిన పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమానికి 70, పిటీషన్లు

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 05:-**
జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమానికి 70,పిటీషన్లు వచ్చాయి.జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు.పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు.కుటుంబ కలహాలు,రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు,తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని,బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు.వికలాంగులు, వృద్ధులు,మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి,వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు డీఎస్పీలు విజయకుమార్,ఆదినారాయణ,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.జె.పి పాఠశాలలో రూ.85 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం



**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు(మే05)**
చిలమత్తూరు మండలంలోని టేకులోడు ఎం.జె.పి గురుకుల పాఠశాలలో రూ.85 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో నిర్మించనున్న డైనింగ్ హాల్కు భూమిపూజ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, వసుంధర దేవి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగానే సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఆర్డిటి సంస్థ సహకారంతో జరుగుతున్న ఈ ప్రాజెక్టు గ్రామ విద్యార్థులకు మేలు కలిగించనుందని వారు తెలిపారు.

## నన్ను మీ గుండెల్లో పెట్టుకున్నారు:బాలకృష్ణ

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు మే(05)**



హిందూపురం నియోజకవర్గం యం.ఎల్.ఏ హ్యాట్రిక్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ నటుడు అయినంత మాత్రానా యం.ఎల్.ఏ అవ్వాలని లేదని పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అన్నారు.హిందూపురంలో జరిగిన పౌర సన్మాన సభలో ఆయన మాట్లాడారు.ఎంతో మంది రాజకీయాల్లోకి వచ్చి ఇవాల అడ్రస్ లేకుండా పోయారూ.హిందూపురం అభివృద్ధి చేస్తున్నాం కాబట్టే ప్రజలు నన్ను వరుసగా గెలిపిస్తున్నారు.నాన్న తరువాత ,అన్న హరికృష్ణ ,ఆ తర్వాత నన్ను మీలో ఒక్కరిగా మీ గుండెల్లో పెట్టుకునందుకు ధన్యవాదాలు అని భాగోద్వేగంగా మాట్లాడారు

# ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే..

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.05.**
ప్రజా సమస్యల పరిష్కారానికె...సమీక్షా సమావేశాలు:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ యంత్రాంగ సమీక్ష సమావేశంలో.... పాల్గొన్న కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే రాము ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే.... సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చిన....కలెక్టర్ బాలాజీ ప్రభుత్వ ప్రాధాన్యతలకనుగుణంగా సమస్యలపై దృష్టి:కలెక్టర్ బాలాజీ అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశాలు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదం చేస్తాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో గుడివాడ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారుల సమీక్ష సమావేశాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గంలో త్రాగునీరు, రహదారులు, టిడ్కో కాలనీ తదితర ప్రజా సమస్యలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కలెక్టర్ బాలాజీ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో అధికారులతో మాట్లాడిన



కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు జరిగిన సమావేశం ప్రజల సమస్యల పరిష్కారానికి మంచి అవకాశమన్నారు. వేసవి సీజన్ దృష్ట్యా త్రాగునీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని అదే విధంగా రోడ్లు, రాబోవు ఖరీఫ్ సీజన్లో రైతుల సమస్యలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళమన్నారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలంటూ అధికారులను కలెక్టర్ ఆదేశించారన్నారు. వేసవికి ముందే కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులను కలెక్టర్ ఆదేశించారన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ద్వారా అనేక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం లభించిందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉద్యానవన పంటల అభివృద్ధిపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. సమావేశం అనంతరం కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ....ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా సమావేశంలో చర్చించామన్నారు. వేసవి సీజన్ కాబట్టి త్రాగునీటి సమస్యలపై అధిక ప్రయారిటీ ఇచ్చామని... అదేవిధంగా హౌసింగ్,పీఎం సూర్యఘర్ తదితర ప్రభుత్వ పథకాల ప్రగతి పై సమీక్షించి పథకాల అమలులో ఉన్న ఇబ్బందులపై చర్చించినట్లు కలెక్టర్ బాలాజీ తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చాత్రగడ్డ రవి, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని తాసిల్దారులు, ఎండివోలు, ఇరిగేషన్, హౌసింగ్, వ్యవసాయ, పురపాలక, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ద్వాక్రా మహిళలకు శుభవార్త ఇంటి నుండి నేరుగా రుణ చెల్లింపులకు యాప్




**జనసముద్రం న్యూస్ మాచర్ల, మే, 5**
ఈ క్రమంలో ఈ సమస్యలను అధిగమించి మహిళలకు ఇబ్బంది లేకుండా చేయడం కోసం ఏపీ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల రుణ చెల్లింపు సులభం చేసే విధంగా ఓ యాప్ ని తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఈ కొత్త మొబైల్ యాప్ తో డ్వాక్రా గ్రూపుల మహిళలు నేరుగా రుణ చెల్లింపులను చేయవచ్చు. ఈ యాప్ అందుబాటులోకి వస్తే బ్యాంకులకు వెళ్లకుండా ఇంటి నుండే వారు సులభంగా రుణ చెల్లింపులను చేసుకోవచ్చు.డ్వాక్రా మహిళలకు యాప్ తో లాభాలు ఇవే యాప్ ని వినియోగించడం వల్ల డిజిటల్ లావాదేవీలను కూడా ప్రోత్సహించవచ్చు. కొన్ని సందర్భాలలో డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలు రుణాలను చెల్లింపు చేయడానికి వసూలు చేసిన డబ్బులు సరిగ్గా చెల్లించకపోవడం, వాటిని దుర్వినియోగం చేయడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్న వేళ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం నగదు బదిలీ మోసాలను తగ్గించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది .ఇక ఇంట్లో నుండి నేరుగా చెల్లింపులు చేయడంతో డ్వాక్రా మహిళల సమయం కూడా ఆదా అవుతుంది. త్వరలోనే ఈ యాప్ ను తీసుకురావడానికి ప్రభుత్వం శత విధాల ప్రయత్నం చేస్తోంది.

## ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవికి ఘన సన్మానం



- **రాచకుడిపల్లె పంచాయతీకి వన్నెతెచ్చిన ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి**
- **సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం**
- **ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి**

**ఒంటిమిట్ట ,జన సముద్రం న్యూస్ ,మే 5:**
రాజుగుడి పల్లి పంచాయతీలో ప్రజలు తమ వద్దకు తెచ్చిన నీటి సమస్యతో సహా ఇతర సమస్యలను పరిష్కరించడానికి వెంటనే చర్యలు చేపడతానని ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి అన్నారు. రాచగుడిపల్లి సచివాలయంలో ఆమెకు సోమవారం రాచగుడిపల్లి సర్పంచ్ కడప బాదుల్లాబీ, సచివాలయ సెక్రటరీ మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి నాయకులు నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ లక్ష్మీదేవికి బాణా సంచా పేలుస్తూ, పూల చల్లతో రాచగుడిపల్లి పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెకు శాలువలు కప్పి, గజ మాలలు వేసి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ తమ పంచాయతీ నుండి ఒంటిమిట్ట మండలానికి ఎంపీపీ గా ఎన్నిక కావడం తమ అదృష్టంగా భావిస్తూ ఉన్నామని అన్నారు. రాచగుడిపల్లె పంచాయతీ నుండి ఎంపీపీగా ఎన్నికయి రాచగుడిపల్లె పంచాయతీకి ఎంపీపీ నల్లగొండ లక్ష్మి దేవి వన్ని తెచ్చారని పలువురు వక్తలు పేర్కొన్నారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కారం చేస్తూ ఉన్నారని కొనియాడారు. లక్ష్మీదేవి మాట్లాడుతూ తొలుత రాచగుడిపల్లి పంచాయతీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కార మార్గాలను చేపడతామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చూపాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాలెం ఖాదర్ బాషా, బిజెపి మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు మండ్ల పుల్లయ్య, సుంకేసుల చౌడయ్య, ప్రహల్లాద రాజు, గురు మోహన్ రాజు, గురూజీ వర్మ, మల్లీ యాదవ్, యద్దల జీవయ్య, గజ్జల ఓబుల్ రెడ్డి, గజ్జల పుల్లారెడ్డి, ఆర్ ఎం మోహన్ రెడ్డి, నాగం గంగిరెడ్డి, ఆర్ ఎం ప్రసాద్ రెడ్డి, స్టిక్కరింగ్ ప్రసాద్, పెంచలయ్య, మీనిగా వెంకటస్వామి, మీనిగా వాసు, కృష్ణయ్య రాచగుడిపల్లి సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, వెలుగు సంఘం మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం జరిగి తీరుతుంది- ప్రజాదర్బార్లో నారా లోకేష్

**జనసముద్రంన్యూస్, మే 5, అమరావతి**
ఇప్పటికే ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం డీఎస్సీ ఖచ్చితంగా నిర్వహించి తీరుతామని ప్రజా దర్బార్ లో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలియజేయడం జరిగింది. డీఎస్సీ అభ్యర్థులు ప్రజా దర్బార్ లో నారా లోకేష్ ను కలిసి మరొకసారి టెట్ పరీక్ష నిర్వహించాలని డీఎస్సీ వాయిదా వేయాలని డీఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని కోరిన నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు దీనిపై వివరణ ఇచ్చారు. ఏజ్ లిమిట్ ఇప్పటికే పెంచడం జరిగిందని ఇకపైన పెంచే ఆలోచన లేదని తెలియజేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే ఒకసారి టెట్ నిర్వహించారని మరోసారి టేట్ నిర్వహించే ఉద్దేశంతో ప్రభుత్వానికి లేదని తెలియజేశారు. డీఎస్సీ పరీక్షకు ప్రిపేర్ కావడానికి 90 రోజులు కనీసం కావాలని కాబట్టి డీఎస్సీ పరీక్షల వాయిదా వేయాలని అభ్యర్థులు కోరగా డీఎస్సీ పరీక్ష నిమిత్తం ప్రభుత్వం గత నవంబర్ లోనే సిలబస్ రిలీజ్



చేసిందని దాని ప్రకారం ప్రిపేర్ కావడానికి ఆరునెలలకు పైగా సమయం ఉందని, పాఠశాలల రీ ఆర్గనైజేషన్లో భాగంగా మోడల్ ప్రైమరీ స్కూల్ల ఏర్పాటు జరుగుతుందని ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు లోపు భర్తీ చేయాల్సి ఉందని ఈ నేపథ్యంలో డీఎస్సీ పరీక్ష ఇప్పటికే ప్రకటించిన తేదీల్లో ఎట్టి పరిస్థితుల్లో నిర్వహిస్తామని తెలియజేశారు.

## 8వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమ్మె



**జనసముద్ర న్యూస్ , మే 5, నర్సరావుపేట**
విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్దికంగా,అర్థికేతర సమస్యల పరిష్కారం,రావలసిన బెనిఫిట్స్ కోసం చెప్పట్టిన సమ్మె 8 వ రోజుకు చేరడం అయింది. డిమాండ్స్ అయిన 6 సంవత్సరములు ప్రతి చేసుకున్న సిహెచ్ ఓస్ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ ఎం 23% హైక్ అమలు చేయడం,ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించడం, ఈపీఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్రేషియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉదృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాం అని ఏపీఎంసిఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం గౌరవ హెల్త్ మినిస్టర్ గారి దగ్గరికి పోతే ,జాబ్ తీసేస్తాం ,మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు ధోరణిలో, సిహెచ్ ఓ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని ,తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని, చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె లో జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్ పాల్గొన్నారు.

## కారంపూడి మండల రెవెన్యూ శాఖ అధికారులపై వచ్చిన ఆరోపణలు పూర్తి అవాస్తవం

- **అవగాహన లోపంతో మాట్లాడుతున్న గురజాల నియోజకవర్గ జనసేన నాయకుడు కటకం అంకారావు**
- **కటకం అంకారావు వ్యాఖ్యలను ఖండించిన మాచర్ల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు పలిశెట్టి రాఘవ**

**జనసముద్రంన్యూస్, మే 5, కారంపూడి**
గురజాల నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకుడు కటకం అంకారావు కూటమి ప్రభుత్వంలో ఉండి కూడా మాచర్ల నియోజకవర్గం లోని రెవెన్యూ శాఖ అధికారులు అవినీతి, అవకతవకలకు పాల్పడుతున్నారని నిరాధార ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా మాట్లాడడాన్ని కారంపూడి మండల టీడీపీ సీనియర్ నాయకుడు పలిశెట్టి రాఘవ తీవ్రంగా ఖండించారు. మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు తరచూ సూచనలు చేస్తూ ఏ విధమైన అవినీతి, అవకతవకలకు పాల్పడకుండా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా నడుచుకోవాలని, అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న మా శాసనసభ్యుల



వారికి చెడ్డ పేరు తెచ్చేలా కావాలని వ్యాఖ్యలు చేస్తున్నారేమో అని అనుమానాలు రేకిస్తున్నాయని ఆయన మండి పడ్డారు. పొరుగునియోజకవర్గమైన గురజాల లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయాల్సింది పోయి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేయుట సమంజసంగా లేదని, ఇది కూటమి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని ఆయన తెలిపారు. మాచర్ల నియోజకవర్గం లో ప్రభుత్వ పనితీరు గురించి అనాలోచిత వ్యాఖ్యలు చేయటం మానుకోవాలని పలిశెట్టి రాఘవ తెలియజేశారు. గురజాల నియోజకవర్గం జనసేన నాయకుడు కటకం అంకారావు వ్యాఖ్యలను కారంపూడి మండల జనసేన నాయకులు కేసానుపల్లి కృష్ణ బాబు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులందరూ అంకారావు వ్యాఖ్యలను దుయ్యబట్టారు.

## బొగ్గవరపు వెంకట సిద్ధార్థ, రెహాన్స్ పుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం





- **శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో**

**జనసముద్రం న్యూస్, మే 5, కారంపూడి**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద బొగ్గవరపు వెంకట సిద్ధార్థ, బొగ్గవరపు రెహాన్స్ పుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంనకు సహకరించిన వారు బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి, బొగ్గవరపు రామకృష్ణ ప్రసాద్ ధర్మపత్ని సాయి ప్రియాంక . ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా పద్మ, ఊటుకూరి వాణి, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, బచ్చు నాగమణి, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 5 :**
ఒంటిమిట్ట చెరువు గట్టుమీద వెలసిన శివాలయంలో సోమవారం ఒంటిమిట్ట ఏఎస్ఐ వరూవూరి మోహన్ రావు విరాళంతో ప్రజలకు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అన్నదాన చేయడం మహాభాగ్యం అన్నారు దాతలు ముందుకొచ్చి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య (పుల్లయ్య) హోంగార్డు సుబ్బరాయుడు పాల్గొన్నారు

## లక్కీ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, జన సముద్రం న్యూస్ మే 5:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా చెక్ పోస్ట్ సమీపం నందు నూతనంగా ఏర్పాటుచేసిన లక్కీ బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... లక్కీ బ్యూటీ పార్లర్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముందు మంత్రివర్యులకు లక్కీ బ్యూటీ పార్లర్ నిర్వాహకులు పూల బొకలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివి

**- రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 5:**
ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
సోమవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కల్లులా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోపరుగులు పట్టించడం జరుగుతుందన్నారు.
ముఖ్యంగా రాయచోటి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాలకు చెందిన 7, రోడ్ల అభివృద్ధికి నాబార్డ్ కింద 4 కోట్లు 16 లక్షలు అలాగే ఆర్ ఐ డి ఎస్ కింద 2, కోట్ల 6 లక్షలు శాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. ఇందులో మొత్తం 6,కోట్ల 25 లక్షల రూపాయలతో రాయచోటిలో ఉన్న నాలుగు మండలాలకు సంబంధించి ఈ ఆరు రోడ్ల అభివృద్ధికి టెండర్లు పిలచడం జరిగిందన్నారు.
కేవలం సంక్షేమమే కాదు అభివృద్ధి చేసి చూపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎస్ సి జెడ్ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రాయచోటి రూరల్ మండలం సిబ్యాల గ్రామంలో 7 వందల ఎకరాలను కూడా ప్రభుత్వం గుర్తించిందన్నారు.
ఈ ప్రాంతంలో ఎస్ సి జెడ్ తీసుకొచ్చి అక్కడ ఇండస్ట్రియల్ పార్కు నిర్మించేందుకుచర్యలు చేపట్టడంజరుగుతుందన్నారు. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు అయితే చిన్న పరిశ్రమలు కూడా మన ప్రాంతానికి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ గా అభివృద్ధి చెందినట్లయితే ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకంతా ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు.
ప్రస్తుత వేసవి కాలంలో నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.
ఇప్పటికే చాలా గ్రామాలలో బోర్లు వేసి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.
భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి సౌలభ్యం లేని ప్రాంతాలలో ఆర్డబ్ల్యూఎస్ వారి ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరాచేసేందుకుచర్యలుతీసుకుంటున్నామన్నారు.
గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి నియోజకవర్గంలోని 6 మండలాలకు నీటి సమస్య అధికంగా ఉందన్నారు. ఈ సమస్య వచ్చే వేసవి కాలాని కల్లా తీర్చేందుకు సుమారు 300 కోట్ల రూపాయలతో రాయచోటి నియోజకవర్గంలోని 6 మండలాలకు వెలిగల్లు నుంచి నీటిని అందించే బృహత్తరమైన కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ పథకం జల్ జీవన్ మిషన్ కింద టెండర్లు పిలవడం జరిగిందన్నారు.
ఈ పథకం రాయచోటి నియోజకవర్గంలోని గ్రామ సీమలలో నివసించే ప్రజలందరికీ ఇది ఒక మంచి శుభవార్త అన్నారు.
మండిపల్లి నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్ కింద ఉండే 25 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు అందించి ఆ చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
శ్రీనివాసపురం రిజర్వాయర్ కింద గత ప్రభుత్వంలో ఏవైతే పనులు నిలిచిపోయాయో అవన్నీ కూడా పూర్తి చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 320 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అది కూడా వచ్చే నెలలో టెండర్లు పిలిచి వచ్చే 8, 9 నెలల్లోనే హంద్రీనీవా హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఫేస్ -2, కింద శ్రీనివాసపురం రిజర్వాయర్ కు నీరు అందించేందుకుచర్యలుతీసుకోవడంజరుగుతుందన్నారు.
రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గం సస్యశ్యామలం చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందు కు ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రివర్యులు కోరారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**- పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 5:**
సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు. 43 మందికి 43,72,853/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన ఎల్వోసి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ...
. పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు.
పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు.
రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని మంత్రివర్యులు తెలిపారు.
ఇందులో 43 మంది బాధితులు
ధనుష్ కుమార్ 124995/-,డి శ్రీ వేణి 50800,ఎల్ సుబ్బిరెడ్డి 140000,వేముల చెన్న కృష్ణ 26500,కే పవన్ కుమార్ 47871
డి పద్మావతి 84928,కే రాజమ్మ 46732
పి బాబయ్య 366473,అలీ ఖాన్ 187064
వై ప్రభాకర్ 63000,టి నాగార్జున రెడ్డి 37712
జీ కృష్ణారెడ్డి 40000,కే గంగిరెడ్డి 351232
కె విశ్వ నందరాజు 154838,మహబూబ్ జాన్ 46051,డి వెంకటరమణ 46634,గొర్ల జ్యోతి 228547,బి సరోజమ్మ 145354,బి రెడ్డి రాణి 160406,ఎస్ రత్నమ్మ 150124,ఎం చంద్రశేఖర్ 256000,ఏ శ్రీనివాసులు 43795,హబీబ్ ఖాన్ 76072,షేక్ అఫీజా 23400,ఎం శివమ్మ 15800
కే శ్రీనివాసులు 81000,మున్వర్ భాష 130681
ఫకీరా 45166,షేక్ నందిరా 253281, వి వీరాంజనేయులు 45300,షేక్ అబ్దుల్లా కరీం 35000,ఎస్ చంద్రశేఖర్ 18000,టి అబ్దుల్ సత్తార్ 41300ు-,ఎం ప్రసాద్ నాయక్ 256000
షేక్ జానీ భాష 25166,బి రెడ్డమ్మ 41041
విష్ణువర్ధన్ రెడ్డి 41715,పి భార్గవ్ 46984
పి రహమతుల్లా 101557,పి దానమ్మ 32900
కే చిన్న రెడ్డమ్మ 208749,కే పద్మావతి 25541
పి మహమ్మద్ 29144 ,మొత్తం 43 మందికి గాను 43,72,853/-రూపాయల ఎల్ ఓ సి పత్రాలను బాధితులకు అందజేయడం జరిగింది.

# మల్లూరు కస్పా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ మే 5:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు సోమవారం చిన్నమండెం మండల పర్యటన సందర్భంగా మల్లూరు కస్పానందు మినీ బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా మల్లూరు కస్పా గ్రామ ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
ప్రజల సమస్యలను విన్న మంత్రివర్యులు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది.



దీంతో మల్లూరు కస్పా ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూములు ఆటోమేటిక్ మ్యుటేషన్ చేసిన అధికారులపై పైన చర్యలు తీసుకోవాలి

**గాలివీడు జనసముద్రం న్యూస్ మే 5**
గాలివీడుమండలపరిధిలో రైతులకు తెలియకుండానే భూములను ఆటోమేటిక్ మ్యుటేషన్ చేసిన ఆర్డీవో, ఎమ్మార్వో, తూముకుంట విఆర్ఓ ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి బాధిత రైతులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ AISAజిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవ కుమార్ పేర్కొన్నారు.
ంఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండల పరిధిలో భూములను రైతుల ప్రమేయం లేకుండా ఆటోమెటిక్ మ్యుటేషన్ ఆర్డీవో, ఎంఆర్ఓ,తూముకుంట వీఆర్వో లు కలిసి ఈ పనులుచేశారన్నారు. మాకు తెలియకుండానే మా భూములు ఇతరుల పేరు మీద ఆటోమేటిక్ మ్యుటేషన్ ఏ విధంగా అయినది అని రైతులు అడిగితే వారికి రిజిస్ట్రేషన్ ఆఫీసులో అయినది అని,ఇతర వ్యక్తుల ద్వారా అని,పొంతనలేని సమాధానాలుచెబుతూ,
రైతులను కాళ్లు అరిగేలా ఎమ్మార్వో కార్యాలయం



చుట్టూ తిప్పుతున్నారని,అదే మండలానికి చెందిన ఓ రైతు భూముల విషయమై కోర్టు ద్వారా తీర్పును పొంది వారి భూములను వారి
పేరున ఆన్లైన్లోకి ఎక్కించమని నెలల తరబడి తిరుగుతున్న ఎమ్మార్వో గారు పట్టించుకోలేదన్నారు. కోర్టు జడ్జిమెంట్ ను కూడా వీళ్లు తుంగలో తొక్కి కాలయాపన చేయడం చూస్తుంటే మండలంలో ఉన్న సామాన్య ప్రజలకు ఏ విధంగా సేవ చేస్తారు ప్రజలు గమనించాలన్నారు. అదేవిధంగా ఫోర్జరీ సంతకాలతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి వన్ బి,అడంగల్, ద్వారా తూముకుంట సోలార్ పవర్ ప్లాంట్ వారి వద్దన నుంచి లక్షల లక్షల డబ్బులు దండుకున్నారని చుట్టుపక్కల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారన్నారు.ఇందులో నిజమైన రైతులు బలైపోయారని
వారు అన్నారు. కాబట్టి ఇప్పటికైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఈ అధికారుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి పేద రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,
అలా చేయని పక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న భూ బాధితులను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్,వెంకటరమణ, సన్నీ,రెడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాపుల ముందు మంచినీటి కుండలు ఏర్పాటు చేయండి. తహసీల్దార్ కె.వెంకటేశ్వరరావు.



**పుల్లల చెరువు,మే 5. జనసముద్రం న్యూస్.**
మండలకేంద్రమైన పుల్లల చెరు వు లోని వివిధ రకాల షాపుల యజమానులు తమ షాపుల ముందు మంచి నీటి కుండల ను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు.వేసవికాలం కావడం ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో చుట్టూ పక్కల గ్రామాల నుండి వివిధ పనులకు ప్రభుత్వ కార్యాలయాల కు రావడం,ఇతర ప్రాంతాలకు వెళ్ళడానికి వచ్చే ప్రయాణీకులకు తాగు నీరు అవసరమౌతుంది అని ఆయన అన్నారు.వివిధపనుల మీద వచ్చే ప్రజలు,ప్రయాణీకులను దృష్టిలో పెట్టుకొని వివిధ షాపుల యజమానులు షాపుల ముందు నీటి కుండల ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.అలాగే పశువులు,పక్షులు,మూగజీవాలు నీటి కోసం అల్లాడుతున్న సంగతి తెలిసిందే.చిన్న చిన్న తొట్లు,డ్రమ్ములు ఏర్పాటు చేసి పశువుల దాహార్తి తీర్చాలని ఆయన కోరారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రైల్వే ఐ ఆర్ టి ఎస్ శ్రీకాంత్ రెడ్డి

**- సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రాజంపేట రైల్వేస్టేషన్ లో కూడా ఆపాలి**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 5:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని సోమవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రైల్వే ఐఆర్ టి ఎస్ శ్రీకాంత్ రెడ్డి మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా మీదుగా వెళుతున్న సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రాజంపేట రైల్వే స్టేషన్ లో కూడా ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయనకు సూచించారు. ఇందుకు వెంటనే స్పందించిన రైల్వే ఐఆర్ టి ఎస్ శ్రీకాంత్ రెడ్డి తమరు చెప్పినట్లు సంపర్క్ క్రాంతి ఎక్స్ప్రెస్ రాజంపేట రైల్వే స్టేషన్ లో ఆపేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# నాటు సారా పై ఎక్సైంజ్ అధికారులు దాడి



**జనసముద్రం న్యూస్ కుక్కునూరు:మే 5**
ది 05.05. 20 25వ తేదీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ , ఏలూరు వారి సంయుక్త ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల కుకునూరు మండలంలో జీన్నెలాగూడెం అటవీప్రాంతం లో గ్రామము లో సారాయి తయారీ కి సిద్ధముగా వున్న 600లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసినమని మరియు 5 లీటర్లు సారాయి ని స్వాధీనం చేసుకుని అలాగే జీలుగుమిల్లి మండలం తాటియకుల గూడెం గ్రామంలో సారాయి తయారీకి సిద్ధం గా వున్నా 200 లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ద్వాంసం చేసి 1.జరపుల లక్ష్మణ్ మరియు, 2.జాల ముత్యాలురావు, అనే ఇద్దరు వ్యక్తుల మీద కేసులు నమోదు చేశామని ఈ దాడులో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ బోగేశ్వరరావు మరియు వారి సిబ్బంది మరియు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది పాల్గొన్నారు అని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శ్రీను బాబు తెలియజేశారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలి
## రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ మే 5:**
సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
సోమవారం చిన్నమండెం మండలం, కొత్తపల్లిలో సచివాలయ సిబ్బంది మంత్రివర్యులను కలిశారు.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సచివాలయ సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చునని మంత్రి వారికి తెలిపారు.





# పోలేరమ్మ గుడిలో పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 5**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణంలోని పోలేరమ్మ గుడిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
పోలేరమ్మ గుడిలో గత రెండు రోజుల క్రితం విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. అప్పట్లో మంత్రివర్యులు అందుబాటులో లేకపోవడంతో నేడు పోలేరమ్మ గుడిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


# లినరసింహారెడ్డి తండ్రి మడితాటి వాసుదేవరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 5**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణంలోని తిరుపతి నాయుడు కాలనీలో నివాసం ఉంటున్న హెడ్మాస్టర్ నరసింహారెడ్డి తండ్రి మడితాటి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి మంత్రివర్యులు పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు మండలం మలవోలు గ్రామంలో శ్రీ గుండాలమ్మ తల్లి అమ్మవారి 14వార్షికోత్సవంలో పాల్గొన్న పెడన ఎమ్మెల్యే కాగిత

**(జనసముద్రం న్యూస్ పెడన)మే5**
గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో శ్రీగుండాలమ్మతల్లి అమ్మవారి ఆలయ 14 వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ మరియు నాయకులు



# రామకోటయ్య కు ఘనంగా సత్కారం






**జనసముద్రం న్యూస్, మాచర్ల, మే 05.**

మాచర్ల పట్టణంలో రోటరి క్లబ్ ఆఫ్ మాచర్ల కు చెందిన గౌరవనీయ డాక్టర్ కొండవీటి రామకోటయ్య, గత 25 సంవత్సరాలుగా సాహసోపేతంగా నాటు పడవల ద్వారా ప్రయాణించి, అటవీ మార్గము ద్వారా నాగార్జునసాగర్ మరియు శ్రీశైలం ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో నివసిస్తూ ఉన్న, వలస ప్రాంతాలకు చెందిన సుమారు 500 కుటుంబాలకు చెందిన చిన్నారులకు, పోలియో డ్రాప్స్ వేస్తూ, పోలియో రహిత ప్రపంచం కోసం యోధుడిగా పనిచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని, రోటరీ ఇంటర్నేషనల్ ప్రత్యేక గుర్తింపు ద్వారా" రీజినల్ సర్వీస్ అవార్డు ఫర్ పల్స్ పోలియో ఫ్రీ 24 -25 "ను గత రాత్రి డాక్టర్ వెలగపూడి లక్ష్మణ్ దత్తు ఔటర్ ఆడిటోరియం నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, రోటరీ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ కాట్రగడ్డ శరత్ చౌదరి చేతుల మీదుగా అందించడం జరిగింది.

ఈ సందర్భంలో రోటరీ క్లబ్ సభ్యులు మరియు వివిధ సంఘాల నాయకులు, డాక్టర్ రామకోటయ్యను ఘనంగా సత్కరించడం జరిగింది. రామ కోటయ్య తో పాటుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదిమంది బృంద సభ్యులను కూడా ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. పాస్ట్ డిస్టిక్ గవర్నర్ కేపీ రంగారావు, కెసిపి 1 యూనిట్ హెడ్

# బాలికల భవితకు కిశోరి వికాసం

**- యుక్త వయస్సు బాలికల కొరకు వేసవి శిక్షణా కార్యక్రమం..**
**- కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 5.**

యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతుపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శన

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

## పి జి ఆర్ ఎస్ "మీ కోసం"లో ప్రజల నుంచి 291 అర్జీలు స్వీకరించాం.: జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 5.**


ప్రజా సమస్యల పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 291 అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# పాతచామలపల్లిలో వృథాగా ప్రవహిస్తున్న నీరు పట్టించుకొని అధికారులు నిర్లక్ష్యానికి కారణమేంటి?

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు(మే 05)**



చిలమత్తూరు మండల కేంద్రంలోని పాతచామలపల్లిలో పది రోజులుగా నీరు లేకా ఇబ్బంది పడుతున్నా పరిస్థిసి.అది అలాఉండగా గ్రామంలోకి సరఫరా అయ్యే నీటి పైపులు లీకేజీ ఉన్నాయి చిలమత్తూరు పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి..మరికొందరు అయితే ఆమె పని తీరులో చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.నీటి సరఫరా లెకేజీతో నీరు ప్రధాన రహదారిపై వస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు.వృధాగా వెళ్తున్న నీరు దాదాపు యాభై కుటుంబాలకు సరిపోతాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

# మండుతున్న ఎండల్లో చంటి బిడ్డతో మహిళా పోరాటం



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 5.**

పల్నాడు జిల్లా క్రోసూరు మండలానికి చెందిన శిరీషా పనులు నిమిత్తం గుంటూరు వెళ్లింది. అక్కడ పరిచయమైన జెట్టి బాలయేసు ప్రేమ పేరుతో ఆమెను లొంగదీసుకున్నాడు. పెళ్లి చేసుకుందామని మాయమాటలు వల్లించి శారీరకంగా వాడుకొన్నాడు. కామవాంఛ తీర్చుకొని వదిలేయడంతో లాలాపేట పోలీస్ స్టేషన్ న్ని ఆశ్రయించింది. పోలీసుల సమక్షంలో దండలు మార్చుకొని పెళ్లి చేసుకున్నారు. అప్పటి నుంచే ఆమెను మరింత వేధింపులకు గురిచేశాడు. బిడ్డ జననంపై అవమానంగా మాట్లాడాడు. డబ్బు, బంగారు నగలు తీసుకొని ఆమెను వీధిలోకి గెంటేశాడు. చంటి బిడ్డతో మండుతున్న ఎండల్లో ఆ మహిళ న్యాయం కోసం పోరాటం చేపట్టింది.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి-:ఏఈ అబ్దుల్ హబీబ్..

**దామరచర్ల మండలం.మే 5.(జనసముద్రం న్యూస్):**



విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ అబ్దుల్ హబీబ్ ప్రకటనలో తెలియజేశారు,నేడు దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలో గల నర్సాపురం ఫీడర్ కింద ఉన్న గ్రామాలు రాజాగట్టు,నర్సాపురం,శాంతినగర్ మొదలగు గ్రామాలకు ఉదయం 6:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆ లైన్ కింద 11 కెవి పోల్స్ వేయడం జరుగుతుందని కనుక అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని తెలియజేశారు.

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 5.**



ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 77 ఫిర్యాదులు అందాయి.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ ఎస్పీ గారు సూచించారు.

క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన కారుమంచి శిరీష కు ది.23.01.2025 వ తేదీన బాల యేసుతో పెద్దల సమక్షంలో జరిపించినట్లు, గతంలో మీరు ప్రేమించుకుని తర్వాత పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నట్లు ఈ క్రమంలో ఫిర్యాదు భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఫిర్యాదులు పట్టించుకోకుండా విడాకులు ఇవ్వమని శారీరకంగా మానసికంగా వేదిస్తున్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాది అర్జీ ఇవ్వడం జరిగింది.

నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన కొర్నేపాటి బుల్లెబ్బాయి అను అతనికి గల ఎకరం భూమిలో మట్టి తోలుకోవడానికి గాను అదే గ్రామానికి చెందిన వేమవరపు కొండయ్య మరియు శివా అను వారులకు 1,70,000/- రూపాయలకు ఇచ్చినట్లు, సదరు డబ్బుల గురించి అనేక మార్లు అడుగగా అదిగో ఇదిగో ,వారం నెల అంటూ గడుపుతూ వచ్చినట్లు, ది.06.04.2025 వ తేదీన డబ్బుల గురించి వేమవరపు కొండయ్య, శివ లను గట్టిగా నిలదీయగా పిర్యాది మీదకు ఎగబడి, దాడి చేసి ఈసారి డబ్బులు అని ఎక్కడైనా మమ్ములను అడిగావంటే చంపుతామని బెదిరించినందుకు గాను తగిన న్యాయం కొరకు శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.

వెల్దుర్తి మండలం రచ్చమల్ల పాడు గ్రామానికి చెందిన కాకునూరి శ్రీను ది.27.04.2025 వ తేదీన కారంపూడి మండలం కాచవరం గ్రామంలో బంధువుల దశ కర్మలకు వెళ్లినట్లు, అంతట అక్కడ చీమలదిన్నె అంజి అను వ్యక్తి ఫిర్యాదు వద్దకు వచ్చి నన్ను గుర్తుపట్టినావా అని అడిగి ఫిర్యాదు చొక్కా బలవంతంగా లాగగా లోపలి భాగంలో ఉన్న 50,000/- రూపాయల కట్ట కింద పడినట్లు వెంటనే చీమలదిన్నే అంజి ఆ డబ్బులు బలవంతంగా తీసుకొని నీకు దిక్కున చోట చెప్పుకో అని ఫిర్యాది ని తిట్టి ద్విచక్ర వాహనంపై పారిపోయినట్లు, అందుకుగానుఅతనికిఫోన్‌చేయగా దుర్భాషలాడుతూ తిడుతున్నట్లు కావున కారణం లేకుండా కొట్టి డబ్బులు తీసుకొని వెళ్ళినటువంటి చీమల దీన్నే అంజయ్య అంజయ్య మీద చట్టపరమైన చర్యలు తీసుకొని డబ్బులు ఇప్పించాల్సిందిగా ఈ రోజుశ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.

కారంపూడి మండలం గాదెవారిపల్లె గ్రామానికి చెందిన దోర్నాల నాగిరెడ్డి మరియు కొంతమంది రైతులకు శంకరాపురం శివారు నందు సుమారు 20 ఎకరాల భూమి ఉన్నట్లు, ఆ భూమికి తూర్పు వైపున శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ వారు కరెంటు సబ్ స్టేషన్ నిర్మించడం జరిగింది. గతంలో వర్షాకాలంలో పైనుండి వచ్చే వర్షపు నీరు వారు కట్టిన సబ్ స్టేషన్ నుండి ప్రవహించేది. సిమెంట్ ఫ్యాక్టరీ వారు వర్షపు నీరు రాకుండా సబ్ స్టేషన్ కు తూర్పు వైపున పెద్ద ప్రహరీ గోడ నిర్మాణం చేయడం వలన ఆ నీరు మొత్తం వ్యవసాయ భూమి పై ప్రవహించి పంటలు దెబ్బ తింటున్నట్లు, ఆ విషయం శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ వారి యాజమాన్యానికి తెలియజేసి పొలాలలో వర్షపు నీరు రాకుండా న్యాయం చేయమని యాజమాన్యం వారికి ఎన్ని సార్లు విన్నవించుకున్ననూ వారు ఎటువంటి చర్యలు తీసుకొనలేదని, ఇదే విషయమై శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ ఫీల్డ్ జి.ఎం శ్రీ రావు గారిని కలవడానికి వెళ్లగా రైతులను దుర్భాషలాడి మీకు దిక్కున చోట చెప్పుకోండి ఎలాంటి పనులు చేయమనివాళ్లసెక్యూరిటీగార్డు తో గెంటించినందుకు గాను ఫిర్యాది మరియు కొంత మంది రైతులు న్యాయం చేయవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడమైనది.

చిలకలూరి పట్టణం సుభాని నగర్ కు చెందిన షేక్ అన్వర్ భాష అను అతనికి బోర్డు టు కన్సల్టెన్సీ నుండి సీమా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ హరీష్ సింగ్ వారి వద్ద నుండి ఫిర్యాదు కి కాల్ రావడం జరిగినట్లు, అంతట ఫిర్యాది ఆఫీసుకు వెళ్లి కలిసినట్లు, ఫిర్యాదు ని జర్మనీకి పంపుటకు 6,00,000/- లు ఖర్చు అవుతుందని చెప్పగా, మొదటగా ఫిర్యాది 2,00,000/- లు చెల్లించినట్లు, జర్మనీ వర్కింగ్ వీసా స్టాంపింగ్ కొరకు మరలా 4,00,000/- రూపాయలు కట్టాలని కడితే మీరు నెల రోజుల్లో జర్మనీ వెళ్ల వచ్చని నమ్మబలికి వారి అకౌంట్ కు డబ్బులు ట్రాన్స్ఫర్ చేసినట్లు, నెల రోజులలో అబ్రాడ్ కు పంపిస్తానని చెప్పి 14 నెలలు అయిననూ ఎటువంటి సమాచారం ఇవ్వనట్లు,అంతట ఆఫీస్ వద్దకు వెళ్ళగా ఆఫీసు ఎత్తివేసినట్లు తెలిసి అడ్రస్ కనుక్కొని వెళ్లి తన పరిస్థితి గురించి అడగగా నెల రోజులు గడువు ఇస్తే మీ డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి నెల రోజుల తర్వాత నాకు కేసులు ఏమీ కొత్త కాదు, మీరు ప్రాణాలతో కూడా ఉండరని బెదిరించి నట్లు అంతట ఫిర్యాదు తగిన న్యాయం చేయవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహయ సహకారాలు అందించారు.

# మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కు దరఖాస్తుల ఆహ్వానం.. ప్రిన్సిపల్ పోతురాజు నరహరి..

**దామరచర్ల మండలం.మే 5.(జనసముద్రం న్యూస్):**







మండల పరిధిలోని బొత్తలపాలెం గల తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నరహరి ప్రకటనలో తెలియజేశారు,

ప్రథమ సంవత్సరానికి గ్రూపుల వారిగా ఎంపీసీలో:40సీట్లు,బైపీసీలో:40సీట్లు,ఎంఈసిలో:40 సీట్లు, సీఈసీలో:40 సీట్లు మొదలగు వాటికి సీట్లను భర్తీ చేస్తామని తెలియజేశారు,ఈ అవకాశం ఈనెల 5వ తేదీ నుండి 20 తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపిక చేయబడిన విద్యార్థుల జాబితాను ఈనెల 25వ తేదీన కళాశాల నోటీస్ బోర్డ్ లో ప్రదర్శింపబడుతుందని ఎంపికైన విద్యార్థుల యొక్క సర్టిఫికెట్ల వెరిఫికేషన్ 27వ తేదీ నుండి 31 వరకూ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు,ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన,ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ,నోట్ బుక్స్,సువిశాలమైన ఆటస్థలం,తరగతి గదులు,అనుభవం కలిగిన ఉపాధ్యాయులు డిజిటల్ బోర్డ్ ద్వారా విద్యబోధన చేయడం జరుగుతుందని పోటీ పరీక్షలకు సన్నతమైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించడం జరుగుతుందని వృత్తి విద్య కోర్సులు మరియు బ్యూటీ వెల్నెస్ బాలికలకు హాస్టల్ సదుపాయం మరియు స్కాలర్ షిప్ సదుపాయం కలదని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# ఘనంగా 7 వ పౌష్టికాహార పక్షోత్సవాల అవగాహన సదస్సు మరియు కిషోరి వికాసం శిక్షణ కార్యక్రమం

**పెనుకొండ,జనసముద్రం న్యూస్,మే 05:**





సోమవారం పెనుకొండ స్థానిక అర్బన్ కాలనీ ఐసీ డీ ఎస్ కార్యాలయం నందు మహిళా కార్యదర్శులకు, అంగన్వాడీ కార్యకర్తలకు,కిషోరి బాలికలకి శిక్షణ మరియు పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ మరియుచేనేతజౌళీశాఖమంత్రి వర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డ లకి జన్మనివ్వాలని,బాలింతలు తప్పకుండ పౌష్టికహారం తీసుకుంటే పిల్లలకు పాలు బలవర్ధకంగా ఉంటాయని, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని ఇవ్వాలని,కిషోరి బాలికలు మంచి సమతులఆహారంతీసుకునిచదువులలోముందుకెళ్లాల ని, తల్లిదండ్రులు కి మంచి పేరు తీసుకురావాలని, మొబైల్ వాడకం తగ్గించాలని, యుక్తవయసు చెడు ఆకర్షణ లకు లోను కాకుండా వారి సొంత కాళ్ల మీద నిలబడాడనికి ఒక లక్ష్యం ఏర్పరుచుకోవాలని, మహిళాసాధికారత సాధించడానికి మన సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ మాట్లాడుతూ గర్భవతి అయినప్పుటి నుండి బిడ్డ కు 2 సంవత్సరాల వరకు పౌష్టికహారం,వైద్య పరీక్షలు, తగినంత విశ్రాంతి, ప్రశాంత వాతావరణం కల్పించి నట్టయితే ఆరోగ్యవంతులైన పిల్లలు జన్మిస్తారని,బాలింత లకు మంచి పౌష్టికహారం అందించాలి అని తద్వారా చంటిబిడ్డలకుసమృద్ధిగాపాలు ఉత్పత్తి అవుతాయని,6 నెలల తర్వాత పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అందించాలని, పిల్లలకు బేకరీ ఉత్పత్తులు, పానీ పూరి,చాక్లెట్,బిస్కెట్ లాంటివి కాకుండా ఆకుకూరలు,కూరగాయలు, పండ్లు,పాలు,నెయ్యి,లాంటిఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేయాలని, గర్భిణీలకు,

బాలింతలకు రక్తహీనత నియంత్రించేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం ఎంతో దోహదపడుతుందని అన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు అందరూ గ్రామాలలో పిల్లలలో ఎవరూ పౌష్టికాహార లోపానికి గురి కాకుండా తల్లులకు కౌన్సిల్లింగ్ ఇవ్వాలని,అలాగే గ్రామాలలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా పెనుకొండ డీస్పీ మాట్లాడుతూ మహిళల కి సంబందించిన చట్టాలు, పొక్సో చట్టం గురించి,బాల్య వివాహ నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు.అంగన్వాడీ కార్యకర్తలు వివిధ రకాల పౌష్టికాహారాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను మంత్రివర్యులు తిలకించడం జరిగింది.అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన మంత్రి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీడీపీఓ జి.శాంతలక్ష్మి, పెనుకొండ మున్సిపల్ కమీషనర్ సతీషకుమార్,ఎమ్ ఆర్ వో శ్రీధర్,వెలుగు ఏపీఎం సాధికా,సీఐ రాఘవన్,ఎస్సై వెంకటేశ్వర్లు,పెనుకొండ మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ , పెనుకొండ పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ గారు,ఐసీ డీ ఎస్ సూపెర్వైసర్ లు,ఎమ్ సుజాతమ్మ,అనురాధ,పుష్ప, ఎర్రమ్మ,వెలుగు సీసీలు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా కార్యదర్శులు యానిమెటర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టీడిపి కార్యకర్త వేణుగోపాల్ మృతి అత్యంత బాధాకరం:ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**- పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయాం**
**- అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వేణుగోపాల్ మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**నల్లమాడ, జనసముద్రం న్యూస్, మే 05:**
నల్లమడ మండలం ఎర్రవంకపల్లికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మందల వేణు గోపాల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వేణు గోపాల్ పార్థివ దేహాన్ని సందర్శించి,ఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.మృతుడు గోపాల్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఒక నిబద్ధత కలిగిన టీడీపీ కార్యకర్త గోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తగా వేణుగోపాల్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.ఆయన లేని లోటు ఆ కుటుంబానికి,పార్టీకి తీరని లోటని ఇది ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేనిదనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.వేణుగోపాల్ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆ కుటుంబానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నం లక్ష్మీనారాయణ,ప్రసాద్ రెడ్డి, రామాంజినేయులు, శ్రీరాములు,ఎర్రవంకపల్లి గ్రామస్తులు,టీడీపీ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో,గ్రీన్కో సహకారంతో,స్కిల్ హబ్ లో శిక్షణ పొందిన 60 మంది కుట్టు మిషన్ల పంపిణీ


## కుట్టు మిషన్ల ద్వారా ఉపాధి పొంది తమ కాళ్లపై నిలబడి ఆర్థికంగా ఎదగాలి. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ



**హిందూపురం,జనసముద్రం న్యూస్,మే 05:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణా కేంద్రం, స్కిల్ హబ్ లో టైలరింగ్ లో శిక్షణ పొందిన 60 మంది నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనగాని సత్యప్రసాద్,రెవిన్యూ అండ్ స్టాంప్స్ మినిస్టర్,హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ,సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ హబ్స్ లో శిక్షణ తీసుకొని యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం యువత ఉద్యోగాలు పొందేలా చాలా పథకాలను చేపట్టిందని, అందులో భాగంగానే నైపుణ్య హబ్ లను ఏర్పాటు చేసిందని, జిల్లా యువత ఇటువంటి సౌకర్యాలను ఉపయోగించుకొని,ఉన్నత ఉద్యోగాలు పొందాలని అన్నారు.విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ అలవరుచుకొని ఇష్టంతో కష్టపడి చదివి అన్ని రంగాలలో పట్టుసాధించి నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగం మనల్ని వెతుక్కుంటూ వస్తుందన్నారు. ఆ దిశగా నైపుణ్యం విషయంలో కూడా యువతీ, యువకులు సీరియస్ గా ముందుకు సాగాలన్నారు. మహిళలు వీటి ద్వారా ఉపాధి పొంది తమ కుటుంబానికి ఆసరాగా నిలబడాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ప్రతి ఇంటికి ఒకపరిశ్రామిక వేత్త తయారవ్వాలని తెలియజేశారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలందరూ వారి డైలీ దైనందిక జీవితంలో రోజురోజుకు వారి ఆర్థిక స్థాయిని పెంపొందించు కుంటూ ముందుకు సాగాలని తెలియజేశారు.శిక్షణ తీసుకున్నా మహిళలు మాట్లాడుతూ,యువతీ యువకులకు స్కిల్ హబ్ ఏర్పాటు చేసి స్కిల్ హబ్ లో శిక్షణ పొంది వారికి ఉపాధి పొందే విధంగా,కుట్టు మిషన్లు పంపిణీ చేయటానికి సహకరించినటు వంటి హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కి,జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి సీఈవో కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, హిందూపురం మున్సిపల్ కమిషనర్ హిందూపురం మండల తహసిల్దార్, హిందూపురం ప్రజా ప్రతినిధులు మరియు ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి


**- పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 236 ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాం**
**- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**





**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 05:-**
ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో డిఆర్ఓ విజయసారథి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. పుట్టపర్తి రూరల్ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి చెందిన సి. వెంకట సుబ్బమ్మ వితంతు పింఛను పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. ధర్మవరం మున్సిపాలిటీలోని రెండో వార్డులో నివసించుచున్న పి.ఖాసీంబీ తాను కొత్తగా నిర్మించుకున్న ఇంటికి నీటి కనెక్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు.కదిరి మండలం పట్నం రెవెన్యూ గ్రామ పరిధిలోని వీరేపల్లి పేటలో సర్వే నంబర్ 105-2 లో 1.14 ఎకరాల విస్తీర్ణం గ్రామ కంఠం భూమిని ఎలాంటి హక్కు లేని హనుమంత రెడ్డి అనే వ్యక్తి ఆనంద్ రామానుజన్ అమ్మకు రూ.4.75 లక్షలకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేయించారు.15 వేళ్ళ కిందట ఈ భూమిలో 28 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశారు.వాటిని రద్దు చేయకుండానే 2022 లో వై కాపా నాయకులు సహకారంతో నకిలీ దస్తావేజులు సృష్టించి విక్రయించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉద్యోగుల పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతి పత్రాలు అందజేశారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డిఎపిడి నరసయ్య పట్టు పరిశ్రమ శాఖ జిఎం నాగరాజు,పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ జేడీ పద్మావతి,ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్,సిపిఓ విజయ్ కుమార్,ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్ ఎల్ డీ ఎమ్ రమణ కుమార్,ఉద్యానవన శాఖ చంద్రశేఖర్,మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డీసీ హెచ్ వో తిపేంద్ర నాయక్,గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి,శివ రంగ ప్రసాద్, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్,సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ,ఫిరోజ్ బేగం,ఐసీ డీ ఎస్ పీడీ శ్రీదేవి, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధి, ఎస్ సి పి ఆర్ మురళి,జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ,ఆర్అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోటి గడ్డ తండాలో సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం:సీఐ రాజు



**మే 05 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)**
చింతపల్లి మండలంలోని రోటిగడ్డ తండాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నాంపల్లి సీఐ రాజు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య సోమవారం ప్రారంభించారు. గ్రామస్తులకు సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,

సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.

అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. చింతపల్లి మండలంలోని ప్రతీ గ్రామంలో ప్రధాన రహదారులు, బస్టాండ్ చౌరస్తాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆయా గ్రామ పెద్దలు, దాతలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మ పూల్ సింగ్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ హరిప్రసాద్, కాసారపు మల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటిబాబు



**గోకవరం: జనసముద్రం న్యూస్ మే. 5.**
గోకవరం మండలంలోని వివిధ గ్రామలలో సోమవారం మాజీ శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబు పలువురిని వైసీపీ నాయకులును పరామర్శించారు.గుమ్మళ్ల దొడ్డి గ్రామానికిచెందిన నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బులా అబ్బులు పాము కాటుకి గురై ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పరామర్శించారు. గోకవరం గ్రామానికి చెందిన షేక్ బాబ్జి అనారోగ్య ఉండటంతో వారిని,పదిలం అప్పారావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారిని, గోకవరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు బిజ్జి రాజు ఇటీవల కాలికి శాస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర ఉన్న వారిని చంటి బాబు పరామర్శించారు. సయ్యద్ ఆలీషా తండ్రి ఇటీవలే మృతి చెందడంతో వారిని వారి కుటుంబాన్ని, తుమ్మలపల్లి నాని ఇటీవల తండ్రి మృతి చెందడంతో వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రంపఎర్రంపాలెం గ్రామానికి చెందిన కాళ్ల సత్యనారాయణ తల్లి ఇటీవల మరణించడంతో వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట దాసర రమేష్, కర్రి సూరారెడ్డి, బిదిరెడ్డి రాంబాబు, కమ్మిలఅచ్చి బాబు, తుమ్మల చిన్నబ్బులు, సింబోతుల శ్రీను, బొడ్డపాటి వీర చంద్రం దొడ్డ విజయ్, దాకాపు ధర్మరాజు, కసిరెడ్డి సతీష్,తోట్టసత్యనారాయణ,రాయి జోగారావు తదితరులు ఉన్నారు.రైటప్: బులా అబ్బులు పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటిబాబు.

## మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 5.**
రోజురోజుకు ఎండ తీవ్రతలు ఎక్కువ అవటంతో వేసవి తాపానికి గురవుతున్నారని వేసవి తాపాన్ని తీర్చేవే చల్లని శీతల పానీయాలని పురపాలక సంఘ మేనేజర్ కే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పురపాలక సంఘం కార్యాలయంలో కార్మికులకు శ్రామికులకు అధికారులకు ఒక్కరోజైనా వేసవి తాపాన్ని తీర్చేందుకు చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ పల్నాడు జిల్లా సభ్యులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని మేనేజర్ శ్రీనివాసరావు ప్రారంభించారు.అనంతరం అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి అధికారులకు కార్మికులకు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే ప్రజలకు యూనియన్ సంఘ సభ్యులు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. వేసవి రోజులలో మండుటండని లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేసవి తాపాన్ని తీర్చే మంచినీటి చలివేంద్రాలు చల్లటి మజ్జిగ వంటి మంచి కార్యక్రమాలతో ముందుకు వస్తున్న దాతలకు యూనియన్ సభ్యులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పురపాలక సంఘ మేనేజర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రమాదేవి,ఆర్ఐ బెయిలీ బాబు,టిడిపి అధికార ప్రతినిధి వాసిరెడ్డి రవి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ కదం నాగజ్యోతి, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ, ప్రధాన కార్యదర్శి పొన్నేగంటి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, కోశాధికారి నాగేండ్ల వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి వెంకటేశ్వర్లు నాయక్, ఈ సీ మెంబర్స్ , అక్కయ్య, ఓ రమాదేవి, సీనియర్ జర్నలిస్ట్ కే కిరణ్ కుమార్, జిలాని మాలిక్ తదితరులు పాల్గొన్నారు

## ఆఫీస్ సబార్డినేటర్లుగా 20 మంది వీఆర్ఏలకు పదోన్నతి కల్పించిన మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్



**జనసముద్రం న్యూస్, మదనపల్లె, 05 మే 2025:**
20మంది వీఆర్ఏలకు ఆఫీస్ సభర్డినేట్లుగా పదోన్నతి కల్పిస్తూ మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని, మదనపల్లె డివిజన్లో అర్హత కలిగిన వీఆర్ఏ లు 20 మంది ఉండగా వారిలో 15 మందికి ఆఫీస్ సబార్డినేట్లు గానూ, మరో ఐదు మందికి వాచ్మెన్ లుగా పదోన్నతులు కల్పిస్తూ సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఉత్తర్వులు జారీ చేసి విధుల్లో చేరాలని ఆదే శించారు. పదోన్నతి పొందిన వారంతా సాయంత్రం సబ్ కలెక్టర్ ని కలిసి కృత్షతలు తెలిపారు.

## గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సన్మానించిన జడ్పిటిసి వేముల రంగ సురేష్




**(జనసముద్రం న్యూస్ పెడన)మే5**
గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పదో తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన ఉమ్మిటి నాగ శివ విఘ్నేష్ బి586,మరక యశ శ్రీ లక్ష్మీ బి 577,పేరిశెట్టి కార్తీక్ బి 560 ,బెజవాడ నాని బి 558 విద్యార్థిని విద్యార్థులను వారి తల్లితండ్రులను గౌరవ జడ్పిటిసి వేముల రంగ సురేష్ , హెచ్ఎం జ్యోతి , మరియు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

## ఘనంగా బుర్రా మహేష్ పుట్టినరోజు వేడుకలు



**(జనసముద్రం న్యూస్ పెడన) మే5**
పెడన పట్టణ ఉపాధ్యక్షుడు కోడూరి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బుర్రా మహేష్ 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచారు. కార్యక్రమం అనంతరం బుర్ర మహేష్ ను దుశ్యాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బండారు మల్లికార్జునరావు, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాష్ట్రం లో స్వల్ప భూకంపం



**జనసముద్రం మే 5 ఎల్కతుర్తి మండలం,**
రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సుమారు సాయంత్రం 6:55 నీ,,భూమి కొన్ని సెకండ్ల పాటు కంపించింది కరీంనగర్, జగిత్యాల్, వేములవాడ, సిరిసిల్ల, నిర్మల్, పెద్దపల్లి, తదితర జిల్లాల్లో భూమి కంపించింది దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు ఈ భూకంపం గురించి ప్రజలను అడగగా పెద్ద శబ్దంతో వచ్చిందని తెలియజేశారు.

# రెవెన్యూ సదస్సులు

**జనసముద్రం న్యూస్ భీమారం మే 5:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 28 జిల్లాల నుండి ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోగా మంచిర్యాల జిల్లాలో భీమారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆ మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో సోమవారం రోజున భీమారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు, మంచిర్యాల జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా భూ భారతి చట్టం2025ను ప్రవేశపెట్టింద ని భూ సమస్యలు ఉన్న ప్రజలు దీనిలో దరఖాస్తు చేసుకున్నట్లయితే అధికారులు సమస్యను పరిష్కరించడానికి వీలుందన్నారు,



మంచిర్యాల ఆర్డీవో గూడూరిశ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో భీమారం తహసిల్దార్ ఎం సదానంద, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# వరి ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే తూకం చేసి వెంటనే రవాణా చేయాలి
## సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమా చారి ఆవేదన

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ మే 5**
జన్నారం మండలంలోని వరి ధాన్యాన్ని తూకం వేసి కూడా రవాణా సమయం సరైన సమయంలో చేయకపోవడం వలన అకాల వర్షాలతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
శ్రీరాముల భూమాచారి సోమవారం రోజున తెలంగాణ తల్లి విగ్రహం ముందు శ్రీరాముల భూమాచారి నిరసన వ్యక్తం చేస్తూ కొందరు రైతులతో రాస్తారోకోగా ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు
జన్నారం మండలంలోని రైతులు విషయం విన్నపం ఏమనగా పండిన పంటలను కొనుగోలు కేంద్రానికి




తరలించగా క్వింటలకు ఐదు కిలోల ధాన్యం అదనంగా తూకం వేస్తున్నారు
అయినా సరియైన సమయంలో రవాణా సౌకర్యం లేక ప్రకృతి వైపరీత్యాలకు రవాణా సౌకర్యం ధాన్యం




తరలించడంతో చేతికి అందిన పంట చేజారుతుంది సామాజిక పోరాట శ్రీరాముల భూమ చారి జన్నారం మండల రైతులు డి భూమయ్య ఎస్ సతీష్ కే రవీందర్ శనిగారపు మహేష్ రైతులు పాల్గొన్నారు

# కేంద్ర రోడ్లు భవనాలు రోడ్లు రవాణా శాఖ మంత్రి గట్కారి కలిసిన అభివృద్ధి పనుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ఎంపీ చామల



**జనసముద్రం న్యూస్,యాదాద్రి భువనగిరి జిల్లా :**
తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన కేంద్ర రోడ్లు మరియు రవాణా మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరీ గారిని హైదరాబాద్ లో భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆయనను కలిసారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఎంపి చామల కిరణ్ వారికి ఈ వివరించారు, వారి ఆయన ప్రస్తావించిన అంశాలు యాదగిరిగుట్ట కారిడార్ అభివృద్ధిపై చర్చ
భువనగిరి పార్లమెంటు పరిధిలోని యాదగిరిగుట్ట ఆలయ పరిసర కారిడార్ ప్రాంతంలోని రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను కేంద్ర మంత్రికి వివరించారు.
ప్రాచీన దేవాలయాలు మరియు వారసత్వ గ్రామాల మధ్య సరైన రహదారి కనెక్టివిటీ లేకపోవడం వల్ల భక్తులు మరియు పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.
ముఖ్యంగా యాదగిరిగుట్ట, కొలనుపాక, కీసరగుట్ట, పెంబర్తి ప్రాంతాల మధ్య కనెక్టివిటీ లోపం గురించి వివరించారు.

**రహదారి అభివృద్ధి ప్రతిపాదనలు**
భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ రెండు ప్రధాన రహదారి అభివృద్ధి ప్రతిపాదనల గురించి కేంద్ర మంత్రికి ఎంపి కిరణ్ వివరించారు:
1) ఔటర్ రింగ్ రోడ్ నుండి పెంబర్తి వరకు రహదారి అభివృద్ధి
(ఎగ్జిట్ 8 - కీసార జంక్షన్ ? యాదగిరిగుట్ట ? కోలనపాక ? పెంబర్తి) ఈ మార్గం యాదగిరిగుట్ట ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుందని, వరంగల్ మరియు కరీంనగర్ హైవేలపై ట్రాఫిక్‌ను తగ్గించేందుకుప్రత్యామ్నాయమార్గంగాఉపయోగపడు తుందని వివరించారు. 2) ఆలేరు నుండి బచ్చన్నపేట వరకు లింక్ రోడ్ నిర్మాణం (NH-163 మరియు NH-365B అనుసంధానం) ఇది కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి దగ్గరలో ఉంది, భక్తులకు రాకపోకలలో సౌలభ్యత కలిగిస్తుందని తెలిపారు.
బ్లాక్ స్పాట్ పరిష్కార పనులపై సూచనలు
హైదరాబాద్ - యాదగిరిగుట్ట రహదారి విభాగంలో ఇప్పటికే ఆమోదించబడిన క్రింది కీలకమైన బ్లాక్ స్పాట్ పరిష్కార పనులకు తక్షణ అనుమతి మరియు వేగవంతమైన ప్రక్రియ కోసం లేఖను కేంద్ర మంత్రికి అందజేశారు:
1. ఎన్టీపీసీ ఎక్స్ రోడ్ వెహిక్యులర్ అండర్ పాస్ (అన్నోజిగూడ జంక్షన్),2. ఘట్‌కేసంY VUP,3. ఘట్టుమైసమ్మ LVUP,4. అంకుషాపూర్ VUP,5. కొండమడుగు LVUP,6. ఎయిమ్స్ బిబినగర్ వెహిక్యులర్ అండర్ పాస్ & లైట్ వెహిక్యులర్ అండర్ పాస్ 7. సింగనగూడెం అండర్ పాస్
ఈ పనులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రాణ నష్టం నివారణకు కీలకమైనవని ఎంపీ కిరణ్ పేర్కొన్నారు.
ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం అవసరం
రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్ద అంబర్‌పేట్ మరియు లక్ష్మారెడ్డిపాలెం ప్రాంతాల్లో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణానికి సంబంధించి ఎంపీ చామల కిరణ్ కేంద్ర మంత్రిని కోరారు. పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో 100కి పైగా కాలనీలు ఏర్పడటంతో, ప్రజలు తీవ్రమైన రవాణా సమస్యలను ఎదుర్కొంటున్నారు.
వయోజనులు, విద్యార్థులు రోజూ 1-2 కిలోమీటర్లు నడవాల్సిన అవసరం ఏర్పడింది. ప్రజల సౌకర్యం మరియు భద్రత దృష్ట్యా పెద్ద అంబర్ పేట, లక్ష్మారెడ్డిపాలెం లలో రెండు ఎలివేటెడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జలను వెంటనే మంజూరు ఇవ్వాలని కోరారు.
ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిప్రతిపాదనలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# రాచగుడిపల్లెలో ప్రభుత్వ పాఠశాల స్థలం ఆక్రమణ- పట్టించుకోనిరెవెన్యూ అధికారులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 5:**
ఒంటిమిట్ట మండల పరిధిలోని రాజు గుడి పల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని గ్రామానికి సంబంధించిన ఒకవైఎస్సార్సీపి నాయకుల ప్రోత్బలంతో ఆక్రమించుకొని చుట్టూ స్తంభాలు నాటుకున్న విషయమై ఆ పాఠశాల ఉపాధ్యాయుడు ఫిర్యాదు చేసిన మండల స్థానిక నాయకులు ఒంటిమిట్ట తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన సుమారు 15 రోజులు కావస్తున్నా ఎమ్మార్వో స్పందించలేదని అధికారులు అలసత్వ ధోరణితో చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామంలో ఘర్షణ వాతావరణ నెలకొందని నాయకులు మంత్రికి ఫిర్యాదు చేయడం జరిగింది. మండల రెవిన్యూ లో అధికారులు సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ చూపకుండా అకారణంగా తాము చేయాల్సిన పరిష్కారం చేయాల్సిన పనులను సైతం నెలలు తరబడి చేయకుండా ఫిర్యాదుదారులను తిప్పుకుంటున్నారని ఈ ప్రభుత్వంలో ప్రత్యేకించి రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని వారు మంత్రికి వివరించడం జరిగింది
తక్షణం ఒంటిమిట్ట మండల పరిధిలో నెలకొన్న సమస్యల పట్ల జిల్లా కలెక్టర్ కి వివరించి తగిన




చర్యలు తీసుకోవాలని వారు మంత్రిని కోరడం జరిగింది. మండలంలో పలు గ్రూపులుగా నాయకులు ఉండడంతో అధికారులు దీని సాకుగా తీసుకొని సమస్యల పరిష్కారం పట్ల సరిగ్గా స్పందించడం లేదని వారు వివరించారు. సావధానంగా అన్ని విన్న మంత్రి త్వరలో సమస్యల పరిష్కారం కోసం తాను చేయవలసినంత చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో కల్లుగీత కార్మికరాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరావెంకట నరసయ్య మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రమణ్యం నల్గొండ వెంకటసుబ్బారెడ్డి సాలా బాధ టిడిపి నాయకుడు బుజ్జి పివి రమణ మునగపాటి వెంకటరమణ మామిళ్ళ కృష్ణయ్య చిన్న కొత్తపల్లి దేశం నాయకుడు కట్టా సుబ్బారాయుడు నీటి సంఘం చైర్మన్ వెంకటరమణ పలుకూరు భాస్కర్ ఒంటిమిట్ట చెరువు సంఘం డైరెక్టర్ రేవెళ్ల బాలు మున్నయ్య తదితరులు ఉన్నారు .

# శ్రీ కంఠ మహేశ్వర స్వామి,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల బ్రదర్స్

యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.05) జనసముద్రం న్యూస్
యాదగిరిగుట్ట మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సోమవారం రోజున శ్రీ కంఠ మహేశ్వర స్వామి,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కి విచ్చేసిన ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఎండి చామల భాను చందర్ రెడ్డి,చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి స్వామి వారికి,అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.
అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించి అందరని చల్లగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి,మధు,కూరేళ్ల నరేష్ గౌడ్,కర్రె



ప్రవీణ్,గౌడ సంఘం నాయకులు,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు .


# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మజ్జిగ పంపిణీ



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(మే.05)జనసముద్రం న్యూస్**
బీబీనగర్‌మండలంలోని బ్రాహ్మణపల్లి,భట్టుగూడెం, చిన్నరావులపల్లి గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సందీప్ గౌడ్ మరియు రమేష్ గౌడ్ ల ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రైతులకు మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరకంటి సత్తి రెడ్డి,పిఎసిఎస్ వైస్‌చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లనివ్వాలి.
## -జీ.సక్రు ఎండి పార్టీ గార్ల మండల కార్యదర్శి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 5**
మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో కాంగ్రెస్ రాజ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ అనేలా ఉందని, ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఎంపిక కమిటీ మొత్తం కాంగ్రెస్ లీడర్లే ఉండి, పార్టీ క్యాడర్కే మరియు ధనికులకే గృహాలను కట్టబెట్టేలా,దొంగలేకమై ఊర్లు పంచుకునే లబ్ధిదారుల జాబితాను తయారుచేసి,నిజమైన ఇండ్లు లేని పేదవారి కడుపుకొట్టే వ్యూహాలుగా రచించిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల జాబితాని పక్కనపెట్టి,ప్రతీ గ్రామపంచాయితీలో



గ్రామసభల ద్వారా పక్కా అర్హత గలవారికే గృహ మంజూరీ చేయాలని,అలాగే నియోజకవర్గాల వారీగా కేటాయించిన 3500 గృహాల సంఖ్యను పెంచాలని,స్థలం లేని నిరుపేదలకు కేటాయించనున్న 75 చదరపు గజాలను 150 చదరపు గజాలకు పెంచాలనే డిమాండ్ తో సీ.పీ.ఐ.యం.యల్, న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గగులోత్ సక్రు ఆధ్వర్యంలో స్థానిక గార్ల మండల ఎంపీడీవో కి వినతిపత్రాన్ని అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల నాయకులు వాంకుడోత్ సక్ర, ఇస్లావత్ భద్రాజి,జీ.మాధవరావు పి ఓ డబ్ల్యు నాయకురాలు బీ.రాధ,ఈ.భద్రి,రమ,పార్టీ నాయకులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలస రోహింగ్యాలను తరిమి వెయ్యాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు




జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :
భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం గారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ (ఎస్ హెచ్ ఓ) స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారికి అక్రమ వలస రోహింగ్యాలను తరిమి వెయ్యాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ మాట్లాడుతూ పెహల్గాం లో అమాయక యాత్రికులపై ఉగ్రవాదులు జరిపిన మారణకాండ విషయంలో భారతదేశ ప్రభుత్వం అక్రమంగా పాకిస్తాన్ మరియు రోహింగ్యాలను దేశం నుంచి వెళ్లాలని ఆదేశించినది. ఈ క్రమంలో బోనగిరి పట్టణంలో కూడా ఉపాధి పేరుతో భువనగిరి పట్టణంలోని పలు ప్రాంతాలలో నివాసం ఏర్పాటు చేసుకొని సుమారు 4000 నుండి 5000 వరకు అలాగే అక్రమంగా మదర్సాలలో ఆశ్రయం పొందుతున్నటువంటి వారిని గుర్తించి చట్టపరమైన తగు చర్యలు తీసుకొని పంపించి వేయగలరని అన్నారు.
ఈ సందర్భంగా పాల్గొన్నవారు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ నరాల శ్రీనివాస పాదరాజు ఉమా శంకర్ రావు ' నీలం రమేష్ పుల్కం రాములు కొల్లోజు శ్రవణ్' ఏనుగు సతీష్ రెడ్డి మహమ్మద్ పురం పరమేష్ మట్ట వేణుగోపాల్ యాట వెంకటేష్ ' రత్నపురం శ్రీశైలం ' ఎదగాని సంతోష్' కనుకుంట్ల రమేష్' కొలిచేలిగా మల్లికార్జున్'రావుల సంతు' తుమ్మల నాగేష్' కట్కామోజు ఉషా కిరణ్' రామోజీ రాజు' తాడూరి బాలశంకర్' పెంట బోయిన నాగరాజు' అజయ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram